మీరే చదువరి..
క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
ప్రపంచవ్యాప్త వార్తలు చదవండి...

PRGI REGD NO: TGTEL/25/A1385

# నేటి ఈవార్తలు

NETI EVARTHALU
దినపత్రిక
www.evarthalu.com

మీరే విలేకరి..
క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
మీ ప్రాంతంలోని వార్తలు పంపండి..

గురువారం THURSDAY 18-3-2026 | జగిత్యాల JAGITIAL | పేజీలు: 8 PAGES:8 | వెల రూ.2.00 PRICE: 2.00 | సంపుటి: 1 Volume:1 ‖ సంచిక: 259 Issue: 259

Published from Jagitial
Circulated to Telangana

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు ఫాల్గుణ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:24 సూర్యాస్తమయం - సా. 6:23 తిథి అమావాస్య ఉ. 6:53 వరకు తరువాత పాడ్యమి తె. 4:52ం వరకు సంస్కృత వారం బృహస్పతి వాసరః నక్షత్రం ఉత్తరాభాద్ర తె. 3:55ం వరకు తరువాత రేవతి యోగం శుక్ల రా. 1:07ం వరకు కరణం నాగవ ఉ. 6:53 వరకు స్తుఘ్నమ సా. 5:52 వరకు వర్జ్యం మ. 2:26 నుండి మ. 3:57 వరకు దుర్ముహూర్తం ఉ. 10:24 నుండి ఉ. 11:12 వరకు మ. 3:11 నుండి మ. 3:59 వరకు రాహుకాలం మ. 1:53 నుండి మ. 3:23 వరకు యమగండం ఉ. 6:24 నుండి ఉ. 7:54 వరకు గుళికాకాలం ఉ. 9:24 నుండి ఉ. 10:54 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:48 నుండి తె. 5:36 వరకు అమృత ఘడియలు రా. 11:31 నుండి రా. 1:02 వరకు అభిజిత్ ముహూర్తం మ. 12:00 నుండి మ. 12:48 వరకు



## సీఎస్ పదవీకాలం పొడిగింపు

హైదరాబాద్, మార్చి 18 (ఈవార్తలు): తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కే రామకృష్ణారావు పదవీకాలాన్ని ప్రభుత్వం అధికారికంగా మరో మూడు నెలల పాటు పొడిగించింది. 2025 ఏప్రిల్ 30న బాధ్యతలు చేపట్టిన ఆయన పదవీకాలం 2025 ఆగస్టు 31తో ముగిసింది. అయితే, ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఆయన సేవలను మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పదవీకాల పొడిగింపు జరగడం ఇది మొదటిసారి కాదు. గత ఏడాది ఆగస్టులో, రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్రం రావు పదవీకాలాన్ని మరో ఏడు నెలల పాటు పొడిగించింది.



## తుది దశకు కొత్త డీజీపీ నియామకం!

ముగ్గురు ఐపీఎస్‌లతో యూపీఎస్సీ ఫైనల్ లిస్టు



### బంగారం-వెండి ధరలు

| | |
|---|---|
| బంగారం (గ్రాము-24 క్యారెట్స్): | రూ.15,808 |
| వెండి (గ్రాము): | రూ.280 |
| ప్లాటినం (గ్రాము): | రూ.6,375 |

### విశ్వవాణి




ఫిన్లాండ్‌లో ప్రతి నిండు గర్భిణికి ఉచితంగా బేబీ బాక్స్‌ను అందజేస్తారు. ఆ బాక్స్‌లో పిల్లలకు అవసరమయ్యే బట్టలు, డైపర్లు, బెడ్, చిన్న బొమ్మలు ఉంటాయి. ఆ బాక్స్ కూడా పిల్లల బెడ్ కన్నా రెండింతలు ఉంటుంది. ఆ వస్తువులన్నీ అందులోనే అందజేస్తారు.




# కాళరాత్రి!

## గల్ఫ్ ఆయిల్ రిఫైనరీలన్నీ ధ్వంసం?

"ఇరాన్-ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం మరింత ప్రమాదకరంగా మారింది. ఇరాన్ అగ్రనేతలను ఇజ్రాయెల్ మట్టుబెట్టడం, ఆ దేశంలోని అతిపెద్ద గ్యాస్ ఫీల్డ్ అయిన సౌత్ ఫార్స్ మౌలిక సదుపాయాలపై దాడి చేయడంతో ఇరాన్ ప్రతీకార జ్వాలతో రగిలిపోతోంది. ప్రతిగా.. సౌదీ అరేబియా, ఖతార్, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లోని చమురు, గ్యాస్ మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది.

- ప్రతీకారం తీర్చుకునేలా ఇరాన్ ఎత్తుగడలు!
- ఇరాన్ గ్యాస్ ఫీల్డ్ సౌత్ ఫార్స్‌పై దాడి ఎఫెక్ట్
- ఇరాన్, ఇజ్రాయెల్‌లో భీకర దాడులు
- ఇరాన్ ఇంజెలిజెన్స్ మంత్రి కూడా హతం
- ఇప్పటికే భద్రతా అధిపతి అలీ లారిజానీ మృతి
- ప్రతీకారం తీర్చుకుంటామన్న మొజ్తాబా



టెహ్రాన్: తమ ఇంధన మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని తెలిపింది. గల్ఫ్ దేశాల్లోని తమ కేంద్రాల నుంచి అమెరికా తమపై దాడులు చేస్తుండటంతో, పొరుగున ఉన్న గల్ఫ్ దేశాలకు ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఆ దేశానికి చెందిన టెహ్రాన్ టైమ్స్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది. పొరుగున ఉన్న దేశాల్లోని చమురు, గ్యాస్ కేంద్రాలపై మరికొన్ని గంటల్లో దాడులు చేయనున్నట్లు తెలిపింది. ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్‌ను ఐడీఎఫ్ హతమార్చిందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి బుధవారం ప్రకటించారు. రాత్రిపూట జరిగిన తరువాయి 2 వ పేజీలో...

తెలుగు ప్రజలు, నేటి 'ఈవార్తలు' దినపత్రిక పాఠకులు, శ్రేయోభిలాషులు, ప్రకటనకర్తలకు శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు.

– శ్రావణ్ కుమార్ బొమ్మకంటి,
ఎడిటర్

### రాశులు, ఆదాయ వ్యయాలు-రాజయోగం, అవమానం

| రాశి | ఆదాయం | వ్యయం | రాజయోగం | అవమానం |
|---|---|---|---|---|
| మేషం | 11 | 5 | 2 | 4 |
| వృషభం | 5 | 14 | 5 | 4 |
| మిథునం | 8 | 11 | 1 | 7 |
| కర్కాటకం | 2 | 11 | 4 | 7 |
| సింహం | 5 | 5 | 7 | 3 |
| కన్య | 8 | 11 | 3 | 3 |
| తుల | 5 | 14 | 6 | 3 |
| వృశ్చికం | 11 | 5 | 2 | 6 |
| ధనస్సు | 14 | 11 | 5 | 6 |
| మకరం | 2 | 8 | 1 | 2 |
| కుంభం | 2 | 8 | 4 | 2 |
| మీనం | 14 | 11 | 7 | 5 |



# 1.5 లక్షల కోట్ల స్కాం



- మూసీ ప్రాజెక్టు పేరుతో భారీ దోపిడీ
- డీపీఆర్ లేకుండానే ఇళ్ల కూల్చివేతలా?
- డీపీఆర్ సిద్ధమైతే బయటపెట్టరెందుకు?
- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీత

హైదరాబాద్, మార్చి 18 (ఈవార్తలు): మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ప్రభుత్వం ఏకంగా రూ. 1.5 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణానికి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై శాసనసభలో అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ వైఖరిలో పారదర్శకత లేదని నిరసిస్తూ కేటీఆర్, తరువాయి 2 వ పేజీలో...

# అహంకారం తగ్గలే!

- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపరా?
- ప్రతిపక్ష నేత సభకు రాకపోవడం నియంత పోకడ
- ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా తీరు మారడం లేదు
- కేసీఆర్ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్, మార్చి 18 (ఈవార్తలు): అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ఠ ప్రణాళిక అని అన్నారు. ప్రతిపక్షం ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించామని, హుందాగా ప్రవర్తించకుండా అహంకారం ప్రదర్శించిందని అన్నారు. 'ఎన్నో త్యాగాల ఫలితం మన దేశ స్వాతంత్ర్యం. కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘపోరాటంతో స్వాతంత్ర్యం తరువాయి 2 వ పేజీలో...





# భూదాన్ భూములపై స్టేటస్ కో

ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారంలో రాష్ట్ర హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వెలుగుమట్ల భూములపై హైకోర్టు సేటస్ కో ఇచ్చింది. భూదాన్ భూములపై యధాస్థితి కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా అసలైన లబ్ధిదారులను గుర్తించాలని, నష్టపోయిన బాధితులు అందరికీ భూదాన్ భూముల్లో ఇళ్ల స్థలం, ఇల్లు మంజూరు చేయాలని బాధితులు హైకోర్టును కోరారు.

- అసలైన లబ్ధిదారులను గుర్తించాలి
- నష్టపోయినోళ్లకు స్థలం, ఇల్లు ఇవ్వాలి
- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, మార్చి 18 (ఈవార్తలు): దీనిపై స్పందించిన హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. 311 మంది మాత్రమే కాదు, అక్కడ ఇళ్ళు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఇళ్లు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ప్రస్తుతం ఉన్న స్టేటస్ కో కొనసాగించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తాహసీల్దార్‌లకు హైకోర్టు తరువాయి 2 వ పేజీలో...



## రాశి ఫలాలు
19.3.2026

మేషం: కుటుంబ వ్యవహారాలలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. పితృ వర్గం వారి నుండి శుభవార్తలు అందుతాయి. నూతన వాహన యోగం ఉన్నది. చేపట్టిన వ్యవహారాలు విజయవంతంగా సాగుతాయి. విందు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగాలలో చిక్కులు అధిగమిస్తారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

వృషభం: బంధు మిత్రులతో ఊహించిన వివాదాలు కలుగుతాయి. దూరప్రయాణాలు కుటుంబ వాతావరణం గందరగోళంగ ఉంటుంది. చేపట్టిన పనులలో వ్యయ ప్రయాసలు అధికమవుతాయి. వృధా ఖర్చులు విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు అందుతాయి.ఉద్యోగస్తులకు పని ఒత్తిడి పెరుగుతుంది.

మిధునం: సన్నిహితులతో మాటపట్టింపులు ఉంటాయి. ముఖ్యమైన వ్యవహారాల్లో స్థిరమైన ఆలోచనలు చేయలేరు. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల నుండి అవసరానికి సహాయ సహకారాలు అందవు. వ్యాపార ఉద్యోగాలు నిరుత్సాహంగా ఉంటాయి. నిరుద్యోగ ప్రయత్నాలు విఫలం అవుతాయి.

కర్కాటకం: సంతానానికి నూతన విద్యావకాశాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. చేపట్టిన పనులలో యత్న కార్యసిద్ధి కలుగుతుంది. వృత్తి వ్యాపారాలలో ఆలోచనలు కలసి వస్తాయి. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగస్తులకు పదోన్నతి పెరుగుతాయి.

సింహం: సమాజంలో గౌరవ మర్యాదలు మరింత పెరుగుతాయి. వృత్తి ఉద్యోగాలలో నూతన ప్రోత్సాహకాలు అందుకుంటారు. నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. భూ క్రయ విక్రయాలలో లాభాలు అందుకుంటారు. చేపట్టిన వ్యవహారాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. దూరపు బంధువుల నుండి శుభవార్తలు అందుతాయి.

కన్య: ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. దూర ప్రయాణాలు వాయిదా పడతాయి. వ్యాపారపరంగా ఊహించని సమస్యలు కలుగుతాయి. వృత్తి ఉద్యోగాలలో అధికారులతో వివాదాలకు దూరంగా ఉండటం మంచిది.

తుల: నిరుద్యోగ ప్రయత్నాలు మందకొడిగా సాగుతాయి. చేపట్టిన పనులలో శ్రమాధిక్యత కలుగుతుంది. నూతన ఋణప్రయత్నాలు చేస్తారు. సోదరులకు స్థిరాస్తి వివాదాలు కలుగుతాయి. వ్యాపారాలలో కీలక నిర్ణయాలు కలసివస్తాయి. ఉద్యోగ వాతావరణం కొంత చికాకుగా ఉంటుంది. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి.

వృశ్చికం: గృహమున విందు వినోద కార్యక్రమాలు నిర్వహిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తవుతాయి. చిన్ననాటి మిత్రుల ఆగమనం ఆనందం కలిగిస్తుంది. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు కలిసివస్తాయి. ఉద్యోగులకు నూతన అవకాశాలు లభిస్తాయి. వ్యాపారపరంగా ఆశించిన లాభాలు అందుకుంటారు.

ధనస్సు: ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడుతుంది. సన్నిహితులతో సఖ్యతగా వ్యవహరిస్తారు. గృహమున సంతాన వివాహ ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రులతో విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపార ఉద్యోగాలలో మరింత పురోగతి సాధిస్తారు. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

మకరం: చేపట్టిన పనులు సకాలంలో పూర్తవుతాయి. ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. సన్నిహితులతో మాటపట్టింపులు ఉంటాయి. కుటుంబ వాతావరణం చికాకుగా ఉంటుంది. వృత్తి ఉద్యోగాలలో సహోద్యోగులతో ఊహించని వివాదాలు కలుగుతాయి. ఆర్థికంగా కొంత ఒడిదుడుకులు తప్పవు.

కుంభం: గృహమున శుభకార్యాలు నిర్వహిస్తారు. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు వేగవంతం చేస్తారు. చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. సోదరులతో సఖ్యతగా వ్యవహరిస్తారు. గృహ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో ఆశించిన మార్పులు చోటు చేసుకుంటాయి. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

మీనం: దైవ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. బంధు మిత్రులతో వివాదాలు ఉంటాయి. కుటుంబ వాతావరణం గందరగోళంగా ఉంటుంది. దూర ప్రయాణ సూచనలు ఉన్నవి. కొన్ని వ్యవహారాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. వ్యాపారములు అంతగా రాణించవు. వృత్తి ఉద్యోగాల్లో కొందరి ప్రవర్తన చికాకు కలిగిస్తుంది.

# అహంకారం తగ్గలే!

మొదటి పేజీ తరువాయి

వచ్చింది. పేదవాడికి బ్యాంకింగ్ రంగాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది ఇందిరా గాంధీ. నెహ్రూ కట్టిన ప్రాజెక్టులను మనం గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తు ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. బీఆర్ఎస్ ఇంకా అహంకార ధోరణి మార్చుకోలేదు. అభివృద్ధిలో కలిసి వస్తారనుకుంటే ప్రతిపక్షం అహంకారం చూపిస్తోంది. 4 కోట్లమంది ప్రజలను నిరాశపర్చేలా విపక్షాల తీరు ఉంది. అధికారం పోయినా రాచరిక పోకడలు పోలేదు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలను వివరించామని అన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతనే ప్రసంగం తయారు చేసినట్లు తెలిపారు. కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నాయకులు వస్తారని భావించామని, ప్రధాన ప్రతిపక్షంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందని భావించామని, గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయని భావించామని, కానీ ఏమాత్రం స్పందన రాలేదని అన్నారు. ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా వాళ్ల తీరు మారలేదు. కొందరు తమను తాము రాజులనుకుంటున్నారు. ఇప్పటికీ అహంకార ధోరణితో వ్యవహరిస్తున్నారు. 'దేవుళ్ల కాలం నుంచే మారీచుల రూపంలో అడ్డంకులు సృష్టించే వారు ఉన్నారు. చెరువులు, నాలాలు, ఫుట్‌పాత్‌లను కబ్జాల నుంచి కాపాడుతున్నాం. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యతో ప్రజలు సతమతమవుతున్నారు. అందుకే హైదరాబాద్‌ను కాలుష్యం, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా మార్చేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నాం' అని తెలిపారు.' అని రేవంత్ రెడ్డి చెప్పారు.

కేసీఆర్ సభకు రావాలి

కేసీఆర్ సభకు వచ్చి, ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ కోరారు. అటు.. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు మాజీ ప్రధానమంత్రి పీవీ విధానాలే కారణమని అన్నారు. పీవీ, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకు పునాది రాయి వేశారని తెలిపారు. ఆ తర్వాత చంద్రబాబు, వాజ్‌పేయి హైటెక్ సిటీని పూర్తి చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐ కారణంగా లక్షలాది ఉద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే ప్రమాదం ఉన్నదని, ఈ పరిస్థితుల్లో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. హైడ్రా ద్వారా హైదరాబాద్‌లోని చెరువులను పునరుద్ధరిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. నాలాల ఆక్రమణలను పరిష్కరించి ముంపు సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లో నాలాలపై 28 వేల అక్రమ కట్టడాలు ఉన్నాయని గతంలో కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. వాటిని నిర్దాక్షిణ్యంగా కూల్చాలని ఆయన హయాంలో ఆదేశాలు ఇచ్చారని, నాటి బీఆర్ఎస్ కార్యాచరణనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారు. సబర్మతి, గంగా, యమునా ప్రాజెక్టుల గురించి గొప్పగా చెబుతున్న బీజేపీ నాయకులు మూసీ ప్రాజెక్టును తప్పుబట్టడం విడ్డూరమని అన్నారు. మెట్రో రైలును విస్తరించేందుకు కష్టపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నగరానికి మూడు బుల్లెట్ రైళ్లు రానున్నాయని అన్నారు.



# 1.5 లక్షల కోట్ల స్కాం

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మూసీ నది పునరుజ్జీవనానికి తమ పార్టీ వ్యతిరేకం కాదని, కానీ ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న భారీ దోపిడీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధమైతే, దానిని ప్రభుత్వం వెంటనే బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. డీపీఆర్ లేకుండానే వేల ఇళ్ల కూల్చివేతకు, భూసేకరణకు ఎలా సిద్ధమవుతారని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేటీఆర్ ఆరోపణలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు. ప్రాజెక్టుపై ఎలాంటి దాపరికం లేదని, కేటీఆర్ ఆరోపణలు నిరాధారమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించిన డీపీఆర్ పూర్తయిందని, దాని అంచనా వ్యయం రూ.6,500



కోట్ల నుంచి రూ.7,000 కోట్ల వరకు ఉంటుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వల్ల 1,435 నిర్మాణాలు ప్రభావితం అవుతాయని, తుది గణన జరుగుతోందని తెలిపారు. బఫర్ జోన్‌లో ఉన్న వారికి బదిలీ చేయగల అభివృద్ధి హక్కులు (టీడీఆర్) ఇస్తామని, భూసేకరణ, పునరావాసం 2013 చట్టం ప్రకారమే జరుగుతుందని హామీ ఇచ్చారు. అయితే, ప్రభుత్వ వాదనను కేటీఆర్ తోసిపుచ్చారు. ముఖ్యమంత్రి బహిరంగ సభల్లో రూ.1.5 లక్షల కోట్ల ప్రాజెక్టు అంటుంటే, సభలో మంత్రులు కేవలం రూ.7,000 కోట్లు అని చెప్పడంలోనే వైరుధ్యం కనిపిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ గెజిట్ ప్రకారం 10,000 ఇళ్లు కూల్చివేస్తారని, 3,260 ఎకరాల భూమిని సేకరించనున్నారని పేర్కొన్నారు. సింగపూర్, పాకిస్థాన్ వంటి దేశాల్లో నిషేధానికి గురైన 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి డీపీఆర్ బాధ్యతలు ఎలా అప్పగించారని ఆయన ప్రశ్నించారు. 18 నెలలు పట్టే డీపీఆర్‌ను రెండు నెలల్లోనే ఎలా పూర్తి చేశారని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, స్పష్టమైన ప్రణాళిక కూడా లేదని, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి ఎలాంటి రుణం మంజూరు కాలేదని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ సమాధానంతో సంతృప్తి చెందని ఆయన, పారదర్శకత పాటించడం లేదని ఆరోపిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

## కేటీఆర్‌కు తుమ్మల ఆహ్వానం!

**నర్మెట్ట ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి పిలుపు**

**బీఆర్ఎస్ నేతలకూ మంత్రి ఇన్విటేషన్**

హైదరాబాద్, మార్చి 18 (ఈవార్తలు): సిద్దిపేట జిల్లాలో నిర్మించిన ఆయిల్ పామ్ కర్మాగారం ప్రారంభోత్సవానికి రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నూతనంగా నిర్మించిన టీజీ ఆయిల్‌ఫెడ్ ఆయిల్‌పామ్ కర్మాగారంను ఈ నెల 22వ తేదీ సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అక్కడ ఏర్పాటు చేసే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు పాల్గొంటారు. ఇదే వేదికపై నుంచి సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను సైతం విడుదల చేయనున్నారు. ఈ నెల 20 నుంచి 22 వరకు నూతనంగా నిర్మించిన ఆయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతు మహోత్సవం కూడా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా, అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయానికి వెళ్లిన మంత్రి తుమ్మల.. అక్కడ మాజీ మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇతర నేతలను కలిసి ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.




# కాళరాత్రి!

మొదటి పేజీ తరువాయి

దాడిలో ఖతీబ్ మరణించారని ఆయన తెలిపారు. అయితే, ఇరాన్ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇరాన్ శక్తివంతమైన జాతీయ భద్రతా అధిపతి, ఐఆర్‌జీసీ బసిజ్ పారామిలిటరీ దళాధిపతి అయిన అలీ లారిజానీ హతమైనట్లు ఇజ్రాయెల్ ధ్రువీకరించిన తర్వాత ఇస్మాయిల్ ఖతీబ్ మరణం సంభవించింది. అదనపు అనుమతి లేకుండా ఏ ఇతర సీనియర్ ఇరాన్ అధికారినైనా లక్ష్యంగా చేసుకుని హతమార్చేందుకు తాము, ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు సైన్యానికి అధికారం ఇచ్చామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కారెట్జ్ చెప్పినట్లు అసోసియేటెడ్ ప్రెస్ పేర్కొంది. గత వారం అమెరికా సమాచారం కోరుతున్న అధికారులలో ఖతీబ్ కూడా ఉన్నారు. ఖతీబ్ ఆచూకీ తెలిపిన వారికి 10 మిలియన్ డాలర్ల వరకు బహుమతిని కూడా అమెరికా ప్రకటించింది. కాగా, లారిజానీ మృతికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ కొత్త సుప్రీం మొజ్తాబా హెచ్చరించారు. లారిజానీ మృతికి కారణమైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని, ప్రతి రక్తపు బొట్టుకు బదులు తీర్చుకుంటామని తేల్చి చెప్పారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేసినట్లు 'ఇరాన్ ఇంటర్నేషనల్' పేర్కొంది.

### ఇరాన్‌కు భారత్ సాయం

మెరికా–ఇజ్రాయెల్ దాడులతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌కు భారత్ మానవతా దృక్పథంతో అండగా నిలిచింది. యుద్ధం కారణంగా మందుల కొరతతో జన్తల్లాడుతున్న ఆ దేశానికి అత్యవసర వైద్య సామగ్రితో కూడిన తొలి విడత సాయాన్ని అందించింది. ఈ సహాయం ఇరాన్‌కు చేరినట్లు ఆ దేశ ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించింది. కష్టకాలంలో ఆదుకున్నందుకు భారత ప్రజలకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసింది. ఫిబ్రవరి 28 నుంచి కొనసాగుతున్న దాడుల వల్ల ఇరాన్‌లో తీవ్రమైన మానవతా సంక్షోభం నెలకొంది. వేలాది మంది పౌరులు గాయపడగా, ఆసుపత్రుల్లో అత్యవసర మందులకు తీవ్ర కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో స్పందించిన భారత్, తొలి విడత వైద్య సామగ్రిని పంపింది. ఈ సహాయాన్ని అక్కడి 'ఇరానియన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ'



అందుకుంది. ఈ విషయాన్ని న్యూఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయం బుధవారం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. "భారత ప్రజలు పంపిన తొలి విడత వైద్య సాయం ఇరానియన్ రెడ్ క్రెసెంట్ సొసైటీకి చేరింది. దయార్ద్ర హృదయులైన భారత ప్రజలకు మా హృదయపూర్వక ధన్యవాదాలు" అని పేర్కొంది. ఇరాన్‌లోని పౌరులకు మానవతా సాయం అందించే విషయంపై చర్చలు జరుపుతున్నట్లు భారత విదేశాంగ శాఖ కొద్ది రోజుల క్రితమే ప్రకటించింది. ఆ చర్చలు ఫలించి, ఇప్పుడు సాయం చేరడం గమనార్హం. భారత్‌తో పాటు చైనా, అజర్‌బైజాన్, రష్యా వంటి దేశాలు కూడా ఇరాన్‌కు సహాయాన్ని అందిస్తున్నాయి.




## భూదాన్ భూములపై స్టేటస్ కో

మొదటి పేజీ తరువాయి

ఆదేశాలు ఇచ్చింది. కాగా, ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల వివాదంలో గతంలోనే హైకోర్టు 'స్టేటస్ కో' (యథాతథ స్థితి) ఉత్తర్వులు ఉన్నప్పటికీ, అధికారులు ఫిబ్రవరి 2026లో ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టారు. సుమారు 31 ఎకరాల భూమిలో ఇళ్ల కూల్చివేతలు జరగగా, కోర్టు ఆదేశాలు పొందిన పది కుటుంబాలకు మినహాయింపునిచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటన తీవ్ర రాజకీయ దుమారం రేపింది. ఖమ్మం రూరల్ మండలం వెలుగుమట్ల గ్రామం, వినోబా నవోదయ కాలనీ. 2014లో 800లకు పైగా పేద కుటుంబాలకు కేటాయించిన భూదాన్ భూములను ప్రభుత్వం అక్రమంగా భావించి, ఫిబ్రవరి 2026లో కూల్చివేతలు చేపట్టింది గతంలోనే ఇక్కడ ఇళ్ల కూల్చివేతలపై స్టేటస్ కో ఉన్నా, ప్రభుత్వం ఆక్రమణల పేరుతో చర్యలు చేపట్టింది.31.07 ఎకరాల భూదాన్ భూమిలో సుమారు 21 ఎకరాల వరకు ఆక్రమణకు గురైందని, గురుకుల పాఠశాల, కేజీబీవీల కోసం ఈ భూమిని తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. కాగా ఈ వివాదంపై హైకోర్టులో విచారణ జరుగగా ఈ రోజు కోర్ట స్పందించింది. గతంలో ఉన్న 'స్టేటస్ కో' (యథాతథ స్థితి)ను కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది.

## తుది దశకు కొత్త డీజీపీ నియామకం!

**ముగ్గురు ఐపీఎస్‌లతో యూపీఎస్సీ ఫైనల్ లిస్టు**

హైదరాబాద్, మార్చి 18 (ఈవార్తలు): రాష్ట్రానికి మూడో పూర్తి కాలపు డీజీపీని నియమించే ప్రక్రియ ఎట్టకేలకు తుది దశకు చేరుకుంది. ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన యూపీఎస్సీ.. ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లతో కూడిన తుది జాబితాను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ లిస్టులో 1991 బ్యాచ్‌కు చెందిన ప్రస్తుత హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీవీ ఆనంద్, 1994 బ్యాచ్‌కు చెందిన ఐబీ స్పెషల్ డైరెక్టర్ (కేంద్ర సర్వీసులు) ప్రభాకర్ ఆప్టే, 1994 బ్యాచ్‌కు చెందిన తెలంగాణ జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా ఉన్నారు. ఇందులో ఒకరిని డీజీపీగా నియమించనున్నారు. వచ్చే నెలలో ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవీ విరమణ చేయబోతున్నారు.

## 108 డాలర్లకు క్రూడాయిల్

న్యూఢిల్లీ: అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భగ్గుమంటున్నాయి. పశ్చిమాసియాలో, ముఖ్యంగా ఇరాన్–అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల వల్ల బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 108 అమెరికన్ డాలర్లకు చేరింది. ఈ పరిణామం కారణంగా భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని, నిత్యావసరాల ధరలు కూడా భగ్గుమంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇరాన్–ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు మరియు హోర్ముజ్ జలసంధి వద్ద రవాణా ఆటంకాలు చమురు సరఫరాను దెబ్బతీశాయి. ఈ ప్రభావం భారత్‌పై పడే అవకాశం ఉంది. ఈ ధరల పెరుగుదల ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచే ప్రమాదం ఉంది.

## విద్య, ఉద్యోగవాణి

**కేవీల్లో అడ్మిషన్లకు నోటిఫికేషన్**

కేంద్రియ విశ్వవిద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఒకటో తరగతితో పాటు బాల్‌వాటికల్లో ప్రవేశాలకు మార్చి 20న ఉదయం 10గంటల నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం కానున్నాయి. ఈ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 2తో ముగియనుంది. కేంద్రియ విద్యాలయాలకు సంబంధించిన ప్రవేశాల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్మీ సిబ్బంది పిల్లలకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఒకటో తరగతిలో అడ్మిషన్‌కు పిల్లల వయస్సు 2026 మార్చి 31 నాటికి ఆరేళ్లు పూర్తవ్వాలి. బాల్‌వాటికల్లో ప్రవేశాలకు ఏప్రిల్ 8న ఎంపిక జాబితాను ప్రకటిస్తారు. ఒకటో తరగతి జాబితాను ఏప్రిల్ 9న విడుదల చేస్తారు. సీట్ల ఖాళీల ఆధారంగా రెండో ప్రొవిజనల్ లిస్టును ఏప్రిల్ 16న, మూడో జాబితాను ఏప్రిల్ 21న ప్రకటిస్తారు. దరఖాస్తుకు కేంద్రియ విద్యాలయ సంఘటన్ పోర్టల్ https://kvsangathan.nic.in/ను సందర్శించాలి.

# వెళ్లిపోతే 2.5 లక్షలిస్తా



**అక్రమ వలసదారులకు ట్రంప్ ఆఫర్**

వాషింగ్టన్: అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులను దేశం నుంచి పంపించేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం సరికొత్త వ్యూహాన్ని ప్రకటించింది. బలవంతంగా కాకుండా, వారంతట వారే స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లేవారికి భారీ ప్రోత్సాహకాన్ని అందిస్తోంది. ఇలా వెళ్లేవారికి 2,600 డాలర్లు (సుమారు రూ. 2.40 లక్షలు) 'ఎగ్జిట్ బోనస్'గా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఈ నగదు ప్రోత్సాహకంతో పాటు, వారి స్వదేశాలకు వెళ్లేందుకు అయ్యే విమాన ప్రయాణ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించనుంది. ఈ పథకం కింద లబ్ధి పొందాలనుకునే వారు 'సీబీపీ హోమ్' అనే ప్రత్యేక యాప్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా నమోదు చేసుకున్న వారిని బలవంతపు బహిష్కరణ జాబితా నుంచి తొలగిస్తారు. ఈ కొత్త విధానం వల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా భారీ ఆదా అవుతుందని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం పేర్కొంది. ఒక వలసదారుడిని బలవంతంగా అరెస్ట్ చేసి, దేశం నుంచి పంపడానికి సుమారు 18,245 డాలర్లు ఖర్చవుతుండగా, ఈ స్వచ్ఛంద పథకానికి కేవలం 5,100 డాలర్లతోనే పని పూర్తవుతుందని తెలిపింది. ఇది అమెరికా పన్ను చెల్లింపుదారుల డబ్బును ఆదా చేస్తుందని వివరించింది. అయితే, ఈ అవకాశాన్ని వినియోగించుకోని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు. "గౌరవంగా వెళ్లిపోండి, లేదంటే మేమే పట్టుకుని అరెస్ట్ చేస్తాం. అప్పుడు మళ్లీ అమెరికాలో అడుగుపెట్టలేరు" అని సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోమ్ స్పష్టం చేశారు. గతంలో 1,000 డాలర్లుగా ఉన్న ఈ బోనస్‌ను, ట్రంప్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా 2,600 డాలర్లకు పెంచింది. ఇప్పటివరకు ఈ విధానంలో సుమారు 22 లక్షల మంది అమెరికాను వీడినట్లు గణాంకాలు చెబుతున్నాయి.



## ఆల్‌టైం కనిష్ఠానికి రూపాయి

ముంబై: అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ మరోసారి చరిత్రాత్మక కనిష్ఠానికి పడిపోయింది. ఇవాళ్టి ట్రేడింగ్‌లో రూపాయి విలువ 92.63 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయిని నమోదు చేసింది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటం, దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ నిధుల తరలింపు కొనసాగడం వంటి అంశాలు రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో ఈరోజు ఉదయం 92.42 వద్ద ప్రారంభమైన రూపాయి, ఆ తర్వాత మరింత బలహీనపడింది. మంగళవారం రూపాయి 92.37 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. కీలకమైన 92.50 స్థాయిని దాటి కిందకు పడటంతో అమ్మకాల ఒత్తిడి పెరిగిందని, దీనికి తోడు బ్యాంకు సెలవుల కారణంగా డాలర్ల లభ్యత తక్కువగా ఉండటం కూడా రూపాయి పతనానికి కారణమైందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ దిలీప్ పర్మార్ వివరించారు. దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ భారీగా ఉందని తెలిపారు.

## డ్రగ్స్ 'పుట్ట'.. ముగ్గురిపై హత్యాయత్నం కేసు

హైదరాబాద్, మార్చి 18 (ఈవార్తలు): బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫాంహౌస్ డ్రగ్స్ కేసు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. మొయినాబాద్ ఫాంహౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారం కేవలం మాదకద్రవ్యాలకే పరిమితం కాకుండా, కాల్పుల ఘటనతో మరింత సీరియస్‌గా మారింది. పోలీసులు లోపలికి ప్రవేశించే సమయంలో నిందితులు కాల్పులు జరిపినట్లు తేలడంతో, పైలట్ రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, ఢిల్లీ వ్యాపారవేత్త నమిత్ శర్మలపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మరోవైపు, ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన బీఆర్ఎస్ అధిష్ఠానం, పార్టీ పరువుకు భంగం కలిగించినందుకు గానూ పైలట్ రోహిత్ రెడ్డికి షోకాజ్ నోటీసు జారీ చేసింది. 7 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని, అప్పటి వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేసింది. సంతృప్తికరమైన సమాధానం రాకపోతే పార్టీ నుండి బహిష్కరించే అవకాశం ఉందని హెచ్చరించింది.

## లాకప్‌లో నన్ను హింసించారు: అంబటి

తాడేపల్లి, మార్చి 18 (ఈవార్తలు): సత్తెనపల్లి, నల్లపాడు, పట్టాభిపురం పోలీస్ స్టేషన్లలో తనపై నమోదైన అక్రమ కేసుల విషయంలో పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ, రాజకీయ ఒత్తిళ్లతో తనను 18 రోజుల పాటు సెంట్రల్ జైల్లో ఉంచేలా పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారని మండిపడ్డారు. ఇది సుప్రీంకోర్టు గత తీర్పులకు పూర్తి విరుద్ధమని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేశ్ చెబితేనే తనను కోర్టులో ప్రవేశ పెట్టారని మండిపడ్డారు. తనను లాకప్‌లో ఉంచిన సమయంలో పోలీసులు శారీరక, మానసిక హింసకు గురిచేశారని, దీనిపై న్యాయపోరాటం చేస్తానని అంబటి అన్నారు. తన నివాసం, వాహనాల మీద ఏడు గంటల పాటు దాడి జరుగుతుంటే పోలీసులు అడ్డుకోకుండా ప్రేక్షక పాత్ర వహించారని, కానీ దాడి చేసిన వారికి మాత్రం వెంటనే స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించారని ధ్వజమెత్తారు. ఏపీలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది కేవలం పవన్ కల్యాణ్ కి మాత్రమే పరిమితమైందని... సామాన్య ప్రజలకు, ప్రతిపక్షాలకు ఇది 'ఆటవిక పాలన'గా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, పోలీసు వ్యవస్థను మేనేజ్ చేస్తే ఏమైనా చేయొచ్చనే అరాచక వాతావరణం నెలకొందని అంబటి దుయ్యబట్టారు. న్యాయవ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, ఎంతదూరమైనా వెళ్లి పోరాడతానని స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లోనే హాయిగా బతకొచ్చు

**జీవన వ్యయం ఇక్కడే తక్కువ.. కోల్‌కతా, చెన్నై కూడా బెటరే**



హైదరాబాద్, మార్చి 18 (ఈవార్తలు): దేశంలోని ప్రధాన నగరాల్లో జీవించేందుకు ఎంత మొత్తం ఖర్చవుతుందనే అంశం మరోసారి చర్చకు వచ్చింది. ఎంత సంపాదిస్తే మన దేశంలోని ప్రముఖ నగరాల్లో ఒక మధ్య తరగతి కుటుంబం ఎలాంటి బాదరబందీ లేకుండా జీవిస్తుందనే ఆసక్తికర విషయాలను తాజాగా ఓ నివేదిక వెల్లడించింది. ఇందులో దేశంలోని అనేక పెద్ద నగరాల కంటే హైదరాబాద్‌తో పాటు మరో రెండు నగరాలు మెరుగైన లివింగ్ కాస్ట్‌తో జీవించే సౌకర్యాలను కలిగి ఉన్నాయని నివేదిక అభిప్రాయపడింది. నమ్‌బియో సంస్థ 2026 ఏడాదికి సంబంధించి రూపొందించిన ఈ నివేదిక ప్రకారం, మనదేశంలో జీవన వ్యయం, నివసించే ప్రదేశంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ముంబై, ఢిల్లీ వంటి పెద్ద మెట్రో నగరాలు, ప్రధానంగా అద్దె, రవాణా ఖర్చుల కారణంగా అధిక వ్యయంతో కూడుకున్నవి. అదే హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై వంటి నగరాలు ఆర్థికంగా కాస్త అందుబాటు ధరల్లో ఉన్నాయని నమ్‌బియో పేర్కొంది. ఈ ఏడాది మార్చి నాటికి అప్‌డేట్ చేసిన నమ్‌బియో డేటాను బట్టి, దేశంలో ఒక వ్యక్తికి అద్దె మినహాయించి నెలకు సుమారు రూ. 27,300 అవసరమవుతాయి. నలుగురు సభ్యులున్న ఒక కుటుంబానికి ఈ మొత్తం సుమారు రూ. 98,000 వరకు పెరుగుతుంది. ఈ అంచనాలలో ఆహారం, గృహ వినియోగ ఖర్చులు, రవాణా, వినోద ఖర్చులు కలిసి ఉంటాయి. అయితే, మెట్రో నగరాల్లో ఉండే భారీ అద్దె ఖర్చులు ఇందులో చేర్చలేదు. ఇది కూడా చేరిస్తే బడ్జెట్‌ను అమాంతం పెరుగుతుంది.

# విమానాల్లో 'ఎక్స్‌ట్రా'లు వద్దు!

**60 శాతం సీట్లలో అదనపు రుసుం ఉండొద్దు**

**విమానయాన సంస్థలకు కేంద్రం ఆదేశాలు**



న్యూఢిల్లీ: విమాన టికెట్ కొన్నాక, వెబ్ చెక్-ఇన్ చేసేటప్పుడు నచ్చిన సీటు కోసం అదనంగా డబ్బులు చెల్లించాల్సి వస్తోందా? ఈ అనుభవం చాలామంది ప్రయాణికులకు ఎదురయ్యేదే. కొన్నిసార్లు విమానంలోని అన్ని సీట్లను 'పెయిడ్' సీట్లుగా చూపిస్తూ ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్న ఎయిర్‌లైన్స్‌కు కేంద్ర ప్రభుత్వం చెక్ పెట్టింది. ప్రయాణికుల నుంచి వెల్లువెత్తిన ఫిర్యాదుల నేపథ్యంలో, విమానాల్లో సీట్ల ఎంపికపై కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది. కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం.. ఇకపై ప్రతి విమానంలో కనీసం 60 శాతం సీట్లను ఎలాంటి అదనపు రుసుము లేకుండా ప్రయాణికులకు అందుబాటులో ఉంచాలి. కేవలం మిగిలిన 40 శాతం సీట్లకు మాత్రమే (ముందు వరుసలు, ఎక్కువ లెగ్ స్పేస్ ఉన్న ప్రీమియం సీట్లు వంటివి) అదనపు ఛార్జీలు వసూలు చేసుకునేందుకు ఎయిర్‌లైన్స్‌కు వెసులుబాటు కల్పించారు. గత కొంతకాలంగా, దాదాపు అన్ని విమానయాన సంస్థలు వెబ్ చెక్-ఇన్ సమయంలో రూ. 200 నుంచి రూ. 1500 వరకు వసూలు చేస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా ప్రయాణికులు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేశారు. ఈ అంశం పార్లమెంటరీ కమిటీ దృష్టికి కూడా వెళ్లడంతో, వినియోగదారుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఒకవేళ ప్రయాణికులు వెబ్ చెక్-ఇన్ సమయంలో సీటును ఎంచుకోకపోయినా లేదా ఉచిత సీట్లు అందుబాటులో లేకపోయినా, విమానాశ్రయంలోని కౌంటర్ వద్ద వారికి ఉచితంగానే సీటును కేటాయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని, ఇండిగో, ఎయిర్ ఇండియా, స్పైస్‌జెట్ వంటి అన్ని దేశీయ విమానయాన సంస్థలు వీటిని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించింది.

# ఖమ్మం ప్రెస్ క్లబ్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతా

**అంతోటి శ్రీనివాస్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు**



ఖమ్మం, మార్చి 18 (ఈవార్తలు): ఖమ్మం ప్రెస్ క్లబ్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో టీడబ్ల్యూజెఎఫ్ (హెచ్ 2843) ఆధ్వర్యంలో భారతదేశపు తొలి సంపాదకులు, విలేకరుల చిత్రపటాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నగర అధ్యక్షుడు, కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటాలను ఆవిష్కరించారు. చిత్రపటాల ఆవిష్కరణ అనంతరం నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టుల పాత్ర గొప్పదని, ప్రజాస్వామ్య పరిరక్షణలో వారు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. తొలి తరం జర్నలిస్టులు ఎటువంటి ప్రయోజనాలు ఆశించకుండా సమాజ హితం కోసం పనిచేసిన త్యాగధనులని కొనియాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లు వారి హక్కుగా , వాటి పరిష్కారానికి తాను కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ, అంతోటి శ్రీనివాస్ నాయకత్వంలో ప్రెస్ క్లబ్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, యూనియన్లను సమన్వయం చేస్తూ ప్రెస్ క్లబ్ ప్రతిష్టను పెంచుతున్నారని శ్లాఘించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్‌హెచ్ 2843 జిల్లా కోశాధికారి అరవపల్లి నగేశ్, టీబీజేఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, కుంభం రవికుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి, టీబీజేఏ నగర అధ్యక్షుడు వీఆర్ఎం వెంకట్, కప్పల మధు, మొగిలి నాగేశ్వరరావు, నల్లా రాకేశ్, వెలిగొండ వెంకట్, ఓరుగంటి కిరణ్, షేక్ మీరా, ఎర్ర రాజేంద్రప్రసాద్, చల్లగొండ సతీశ్, కందరబోయిన నాగకృష్ణ, పాగ యోనా, వేములకొండ రమేశ్, మామిడాల వీరబాబు, యేలిశెట్టి రామకృష్ణ, గరిపెల్లి మహేశ్, పోయిలబోయిన శ్రీను, వంగ పవన్ గౌడ్, లింగాల రామ్మూర్తి గౌడ్, మద్దెల చెన్నప్ప, చిన్నంశెట్టి రాంబాబు, వందనపు సామ్రాట్ గుప్తా తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# యూట్యూబర్ వైష్ణవి భర్త అరెస్టు

కోరుట్ల, మార్చి 18 (ఈవార్తలు): యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో ఆమె భర్త హరిబాబును పోలీసులు అరెస్టు చేశారు. వైష్ణవి హత్యకు సంబంధించిన వివరాలను కోరుట్ల సీఐ మీడియాకు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కోరుట్ల మండలంలోని మాదాపూర్‌కు చెందిన దుర్గాప్రసాద్, రాణి దంపతుల కుమార్తె వైష్ణవి. కొంతకాలంగా వైష్ణవి వీడియోలు తీస్తూ యూట్యూబ్ ద్వారా పేరు తెచ్చుకుంది. కొద్దినెలల హరిబాబు అనే యువకుడితో ఏర్పడిన స్నేహం ఆ తర్వాత ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల పెద్దలకు కట్నం విషయంలో అంగీకారం కుదరలేదు. కట్నం ఇవ్వాలని హరిబాబు తల్లిదండ్రులు చెప్పగా, వైష్ణవి తల్లిదండ్రులు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నామని చెప్పారు. కట్నం లేకుండా వివాహానికి అంగీకరించాలని తల్లిదండ్రులు చెప్పడంతో హరిబాబు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆ తర్వాత కోలుకున్న హరిబాబు, పెద్దలను కాదని గత సంవత్సరం మే 29న వెంకటాపూర్ గ్రామశివారులో వైష్ణవిని వివాహం చేసుకున్నాడు. ఆ తర్వాత నుంచి దంపతులు అత్తారింటిలో ఉంటున్నారు. ఆ తర్వాత హరిబాబు, తల్లిదండ్రులు కట్నం గురించి అడుగుతుండటంతో వైష్ణవి తల్లిదండ్రులు రూ. 5 లక్షలకు రెండు గుంటల భూమిని కొనుగోలు చేసి ఇచ్చారు. గత కొన్నిరోజులుగా హరిబాబు అదనపు కట్నం కోసం వైష్ణవిని వేధింపులకు గురి చేశాడు. వైష్ణవి నాలుగు నెలల గర్భవతి. అయినప్పటికీ అత్తింటివారు కట్నం వేధింపులు ఆపలేదు. ఈ క్రమంలో నిన్న భర్త హరిబాబు భార్య వైష్ణవిని హత్య చేసి పరారయ్యాడు. వైష్ణవి విగతజీవిగా పడిఉండటంతో కోరుట్లలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు ధృవీకరించారు. వైష్ణవి తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**పండుగలకు సర్కారు ప్రత్యేక గుర్తింపు**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**


గంగాధర, మార్చి 18 (ఈవార్తలు): మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని, రంజాన్ పండుగను ముస్లింలు ప్రశాంత వాతావరణం లో సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. రంజాన్ నెల సందర్భంగా బుధవారం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్‌లో చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాల ముస్లింలకు కరీంనగర్ సీపీ గౌస్ ఆలంతో కలిసి రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పండుగలకు ప్రత్యేక గుర్తింపునిస్తుందన్నారు. రాష్ట్రంలోని ముస్లింలంతా సంతోషంగా పండుగను జరుపుకోవాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ తోఫాను ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన తాసిల్దార్లు, ఎంపీడీవోలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## స్కూల్‌లో ఘనంగా ఉగాది, రంజాన్ వేడుకలు

కాకినాడ, మార్చి 16 (ఈవార్తలు): ఏపీలోని కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్తు ఫౌండేషన్ పాఠశాలలో ఉగాది, రంజాన్ పండుగల సంబురాలు అట్టహాసంగా జరిగాయి. రెండు పండుగల విశిష్టతలు తెలుపుతూ, అన్ని మతాలు సమానమేనన్న భావనను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉమాశంకర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో 'శ్రీరామ్ విద్యానికేతన్' ప్రతిభ





కాకినాడ, మార్చి 18 (ఈవార్తలు): ఏపీలోని కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు శ్రీరామ్ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించారు. విద్యార్థులు బీ సుందరి నాగలక్ష్మి స్టేట్ ర్యాంక్ 566, పీ త్రినాథ స్టేట్ ర్యాంక్ 627, ఎం ఏకాశ్ స్టేట్ ర్యాంక్ 371 సాధించారు. వీరికి స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలియజేసింది. కార్యక్రమంలో శ్రీరామ్ విద్యానికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## థర్డ్ పార్టీ విధానం రద్దు చేయాలి

**ఎస్పీఎస్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు మాతంగి అనిల్ డిమాండ్**

కొత్తగూడెం, మార్చి 18 (ఈవార్తలు): తెలంగాణవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న 17,800 మంది కార్మికులు థర్డ్ పార్టీ (బెడ్ సైడ్ కాంట్రాక్టు) విధానం వల్ల నష్టపోతున్నారని ఎస్పీఎస్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు మాతంగి అనిల్ కుమార్ అన్నారు. బుధవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం తక్షణమే కార్మికుల వేతనాలు నేరుగా వారి అకౌంట్లలోనే వేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఐఎఫ్ఎంఐఎస్ ద్వారానే వేతనాలు ఇవ్వాలని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కొత్త టెండర్ ప్రక్రియ ఆలోచనను విరమించుకోవాలని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి ఉబ్బ రమ, ఈదునూరి అనిల్ కుమార్, డీ లక్ష్మి, కే పవన్, ఎస్ భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, గంగ, మనమ్మ , సరిత, రమ్య, ప్రియ, మల్లికాంబ, ప్రసన్న, బీ లక్ష్మి, అరుణ, ప్రియాంక, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల నరేశ్‌కు ఉగాది కవి సమ్మేళన పురస్కారం

**కరీంనగర్ ఆర్డీవో చేతుల మీదుగా అందజేత**

కరీంనగర్, మార్చి 18 (ఈవార్తలు): కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన కవి ఓదెల నరేశ్ ఉగాది కవి సమ్మేళన పురస్కారం అందుకున్నారు. బుధవారం కరీంనగర్‌లో లయన్స్ ఇంటర్నేషనల్ సమైక్య సాహితి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కవుల సమ్మేళనంలో ఆయన పాల్గొని, ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మహేశ్వర్.. నరేశ్‌ను అభినందించి, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాడిశెట్టి గోపాల్, గాలిపల్లి వెంకట్, కేఎస్ అనంతాచార్య, డాక్టర్ అదువాల సుజాత, కవులు పాల్గొన్నారు.



# శ్రీ పరాభవ నామ సంవత్సర రాశి ఫలాలు 2026-27

## మేష రాశి:

**అశ్వని 1,2,3,4 పాదములు (చూ,చే,చో,లా)**
**భరణి 1, 2, 3, 4 పాదములు (లీ,లూ,లే,లో)**
**కృత్తిక 1 పాదము (అ)**



**చైత్ర :**(మార్చి 19 నుంచి ఏప్రిల్ 17 ) ఈ సంవత్సర ప్రారంభాన ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. గృహప్రవేశాలు జరుగుతాయి. విద్యా, వినోద గోష్ఠులలో పాల్గొంటారు. మంచి ధనాదాయం, ఉన్నత పదవులు పొందే అవకాశం కలదు.

**వైశాఖ :**(ఏప్రిల్ 18 నుంచి మే 16) విలాసవంతమైన సుఖ జీవనం లభిస్తుంది. సంతాన వృద్ధి ధనాదాయాలు బాగుంటాయి. ఆరోగ్యంలో కొంచెం మార్పు వస్తుంది. వ్యాపార నష్టంతో పాటు అప్పుల బాధ ఉంటుంది. పితృదేవతల అనుగ్రహం బాగా కలిసి వస్తుంది.

**అధిక జ్యేష్ఠ మాసం:** (మే 17 నుంచి జూన్ 15 )వస్తువలును పోగొట్టుకుంటారు. ధనం ఖర్చు అవుతుంది. అపనిందలకు గురి అవుతారు. అప్పుల బాధ ఉంటుంది. ఆరోగ్యం క్షీణిస్తుంది. మానసిక ఆందోళన ఉంటుంది. పిల్లలు మాట వినరు.

**నిజ జ్యేష్ఠ మాసము:**(జూన్ 16 నుంచి జూలై 14) పోటీలలో విజయం లభిస్తుంది. గాయాలు తగలవచ్చు. అధికారుల ఆగ్రహానికి గురి అవుతారు. వృధా ఖర్చులుంటాయి. ఆస్తిలో మార్పులు వస్తాయి. ఇతరుల సహకారంతో ఆపద నుండి తప్పించుకుంటారు. ఆరోగ్యం అంతగా సహకరించదు.

**ఆషాఢమాసం:**(జూలై 15 నుంచి ఆగస్టు 12) దేశ సంచారం, శారీరక, మానసిక నలత, ఏర్పడుతుంది. చిన్న చిన్న విషయాలకు కూడా కోపపడవలసి వస్తుంది. ఖర్చు ఎక్కువగా ఉంటుంది. అధికారులు అదరిస్తారు. వృథా ఖర్చులు ఉంటాయి.

**శ్రావణ మాసం:**(ఆగస్టు13 నుంచి సెప్టెంబర్ 11)స్థిర చిత్తత ఉండదు. సంతానానికి, తల్లిదండ్రులకు గడ్డు రోజులు, ధనాదాయం బాగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. సుఖశాంతులు లభిస్తాయి. శక్తి సామర్థ్యములు బాగా ప్రదర్శిస్తారు.

**భాద్రపద మాసం:** (సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 10)బాధలన్నీ తొలగిపోయి వృత్తి వ్యాపారాలలో మేలైన ఫలితం లభిస్తుంది. ధనాదాయం బాగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. తెలివి బాగా పని చేసినా, ధనసంపాదన విషయంలో అంత మంచి ఫలితాలుండవు. సంఘంలో పలుకుబడి ఉంటుంది. పదవీచ్యుతి ఏర్పడుతుంది. వృథా వ్యయం ఉంటుంది. ఆరోగ్యం బాగా క్షీణిస్తుంది.

**ఆశ్వీయుజ మాసం:**(అక్టోబర్ 11 నుంచి నవంబర్ 9) ఎక్కువ గొడవలు ఉంటాయి. జీర్ణకోశవ్యాధులు విభిన్న మార్గాలలో బాధలు ఉంటాయి. సుఖ శాంతుల లోపంతో పాటు శారీరక మానసిక శ్రమకు గురి అవుతారు. కృషిలో లోపం లేకపోయినా నష్ట పరంపరలు ఉంటాయి. ఇంట బయట మానసిక అశాంతి వుంటుంది. విద్య వైజ్ఞానిక రంగాలలో మంచి ప్రావీణ్యం, పేరు ప్రతిష్ఠలు ఉంటాయి.

**కార్తీక మాసం:** (నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8)అనవసరపు గొడవలు, సంతానానికి చేటు, మృత వార్తా శ్రవణం ఉంటుంది. శస్త్ర చికిత్సకు గురి కావచ్చు. ఋణం ఉంటుంది. కళత్రానికి అనారోగ్య బాధ ఉంటుంది. స్త్రీ మూలకంగా గొడవలు ఉంటాయి. అలసట ఎక్కువగా ఉంటుంది.

**మార్గశిర మాసం:**(డిసెంబర్ 9 నుంచి జనవరి 7 2027) ఖర్చులు ఎక్కువ కావడం అధికారులతో గొడవలు పడడం, బంధు మిత్రులకు దూరం, శస్త్ర చికిత్సకు గురి కావచ్చు. ఋణం ఉంటుంది. కళత్రానికి అనారోగ్య బాధ ఉంటుంది. వ్యాధుల తీవ్రత తగ్గుముఖం పడుతుంది.

**పుష్య మాసం:**(జనవరి 8 2027 నుంచి ఫిబ్రవరి 6 2027)విద్యారంగంలో మంచి రాణింపు ఉంటుంది. ఆధ్యాత్మిక విషయాలలో పాల్గొంటారు. తండ్రికి అంత మంచి సమయం కాదు. కొన్ని శుభకార్యాలు జరగడం, భోజన ప్రాప్తి ఉంటుంది. ధన నష్టం, విపరీతమైన ఖర్చులుంటాయి. వారి ఆశీర్వచనంతో అన్ని పనులు చక్కగా సాగుతాయి.

**మాఘ మాసం:**(ఫిబ్రవరి 7 2027 నుంచి మార్చి 8 2027) ఖరీదైన వస్తు వాహనాలు కొంటారు. అనేక రంగాల నుండి ధనదాయం, ప్రయత్న లోపం లేకున్నా ఫలితలోపం ఉంటుంది. దొంగతనం జరుగవచ్చు. దూర ప్రయాణం ఉంటుంది. వ్యాపార నష్టంతో పాటు అప్పుల బాధ ఉంటుంది. ఎన్నో కష్టాలను ఎదుర్కొనవలసి ఉంటుంది.

**ఫాల్గుణ మాసము:** (మార్చి 9 2027 నుంచి ఏప్రిల్ 6 2027) అనారోగ్యం ఊహించని రీతి కష్ట నష్టాలు, దూర సంచారం, ఖర్చులు, ధనాదాయం ఉంటుంది. అనుకొన్నవి సాధిస్తారు. దూర ప్రయాణాలు లాభసాటిగా ఉంటాయి. స్థిరాస్తులు సమకూరతాయి. విద్యా, వినోద, గోష్టులలో పాల్గొంటారు.

## వృషభ రాశి

**కృత్తిక 2, 3, 4, పాదములు (ఈ,ఊ,ఏ)**
**రోహిణి 1, 2, 3, 4 పాదములు (ఓ,వా,వీ, వూ)**
**మృగశిర 1,2 పాదములు (వే,వో)**



**చైత్ర :**(మార్చి 19 నుంచి ఏప్రిల్ 17 ) ఖరీదైన వస్తువులు కొంటారు. అనేక రంగాల నుండి ధనాదాయం ప్రయత్నం లోపం లేకున్న ఫలితం మంచిగా ఉంటుంది. దొంగతనాలు జరుగవచ్చు. సంతాన వృద్ధి, ఉద్యోగ వృద్ధి ఉంటాయి. భార్య మూలకంగా సహాయ సహకారాలు లభిస్తాయి.

**వైశాఖ :**(ఏప్రిల్ 18 నుంచి మే 16) ఊహించని రీతిన నష్టాలు జరుగుతాయి. దూర సంచారం, అధిక ఖర్చులు ఉంటాయి. సంతాన వృద్ధి, ఉద్యోగ వృద్ధి, కీర్తి వృద్ధి ఉంటాయి. పదోన్నతి లభిస్తుంది. శారీరిక సౌఖ్యం, మనశ్శాంతి ఉంటుంది.

**అధిక జ్యేష్ఠ మాసం:** (మే 17 నుంచి జూన్ 15 )అనవసరపు గొడవలు వివిధ రకాలైన జబ్బుల తీవ్రత ఉంటుంది. ధన వ్యయం దుష్ట సావాసం ఉంటుంది. ఉద్యోగంలో శ్రమ అధికం అవుతుంది. విద్యారంగంలో విద్యార్థులు రాణిస్తారు. కార్మికులకు నుంచి లాభాలుంటాయి.

**నిజ జ్యేష్ఠ మాసము:**(జూన్ 16 నుంచి జూలై 14) పోటీలలో వస్తువులను పోగొట్టుకోవడం, కళత్రంతో గొడవలు ఉండవచ్చు. సంతాన వృద్ధి, ఉద్యోగ వృద్ధి, ఉంటుంది. పదోన్నతి లభిస్తుంది. దీర్ఘవ్యాధులు ఏమిచేయవు. సంఘంలో హోదా పెరుగుతుంది.

**ఆషాఢమాసం:**(జూలై 15 నుంచి ఆగస్టు 12) పోటీలలో విజయం లభిస్తుంది. కమ్యూనికేషన్స్కు సంభందించి ప్రయోజనకరమైన ఫలితాలు ఉంటాయి. పదోన్నతి లభిస్తుంది. ధీర్ఘవ్యాధులు ఏమిచేయవు. సంఘంలో హోదా పెరుగుతుంది.

**శ్రావణ మాసం:**(ఆగస్టు13 నుంచి సెప్టెంబర్ 11)దేశ సంచారం, శారీరక, మానసిక నలత ఏర్పడుతుంది. చిన్న చిన్న విషయాలకు కూడా కోపపడవలసి వస్తుంది. ఖర్చు ఎక్కువగా ఉంటుంది. పదోన్నతి లభిస్తుంది. దీర్ఘ వ్యాధులు ఏమిచేయవు. సంఘంలో హోదా పెరుగుతుంది.

**భాద్రపద మాసం:**(సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 10)స్థిరచిత్తం ఉండదు. సంతానానికి తల్లిదండ్రులకు గడ్డు రోజులు తల్లిదండ్రుల ఆరోగ్యానికి మేనమామలకు చెడుకాలం. దీర్ఘ వ్యాధులు ఏమి చేయవు.

**ఆశ్వీయుజ మాసం:**(అక్టోబర్ 11 నుంచి నవంబర్ 9)బాధలన్ని తొలగిపోయి వృత్తి వ్యాపారాలలో మేలైన ఫలితం లభిస్తుంది. ధనాదాయం బాగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. తెలివి బాగా పని చేస్తుంది, సంఘంలో హోదా పెరుగుతుంది.

**కార్తీక మాసం:** (నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8)ఎక్కువ గొడవలు ఉంటాయి. జీర్ణకోశవ్యాధులు విభిన్న మార్గాలలో బాధలు ఉంటాయి. అత్యధిక శ్రమతో అత్యల్పఫలం లభిస్తుంది.

**మార్గశిర మాసం:**(డిసెంబర్ 9 నుంచి జనవరి 7 2027) అనవసరపు గొడవలు, సంతానానికి చేటు, మృత వార్తా శ్రవణం ఉంటుంది. స్త్రీల మూలకంగా గొడవలు ఉంటాయి. ఆలోచన జ్ఞానం నశిస్తుంది. సంఘంలో కొన్ని ఇబ్బందుల తలెత్తుతాయి.

**పుష్య మాసం:** (జనవరి 8 2027 నుంచి ఫిబ్రవరి 6 2027)ఖర్చులు ఎక్కువకావటం ఋణబాధ, కళత్రానికి అనారోగ్య బాధ ఉంటుంది. భూ భవనాల వల్ల లాభం ఉంటుంది. దీర్ఘవ్యాధులు తగ్గ ముఖం పడతాయి.

**మాఘ మాసం:**(ఫిబ్రవరి 7 2027 నుంచి మార్చి 8 2027) విద్యారంగంలో మంచి రాణింపు ఉంటుంది. ఆధ్యాత్మిక విషయాలలో పాల్గొంటారు. తండ్రికి అంత మంచి సమయం కాదు. శుభకార్యక్రమాలలో పాల్గొంటారు. ప్రతిచిన్న పనికి చాలా శ్రమ పడవలసి వస్తుంది. పితృదేవతల అనుగ్రహం బాగా కలిసివస్తుంది. వారి అశీర్వచనంతో అన్ని పనులు సక్రమంగా జరుగుతాయి.

**ఫాల్గుణ మాసము:** (మార్చి 9 2027 నుంచి ఏప్రిల్ 6 2027) ఖరీదైన వాహనాలు కొంటారు. అనేక రంగాల ధనాదాయం వస్తుంది. ప్రయత్నలోపం లేకున్న ఫలితాలు బాగుంటాయి. దొంగతనం జరగవచ్చు. దూరప్రయాణం ఉంటుంది. సంఘంలో హోదా పెరుగుతుంది.

## మిధునరాశి

**మృగశిర 3, 4 పాదములు (కా, కి)**
**ఆరుద్ర 1,2,3,4 పాదములు (కూ, ఖం, ఙ, చా)**
**పునర్వసు 1,2,3 పాదములు (కే. కో, హా)**



**చైత్ర :**(మార్చి 19 నుంచి ఏప్రిల్ 17 ) విద్యారంగంలో రాణింపు ఉంటుంది. ఆధ్యాత్మిక విషయాల్లో పాల్గొంటారు. తండ్రికి అంత మంచి సమయం కాదు. కొన్ని శుభకార్యక్రమాలు జరుగుతాయి. విపరీతమైన ఖర్చులుంటాయి. ప్రభుత్వం నుండి ఇబ్బందులు ఉంటాయి. అత్యధిక శ్రమతో అల్ప ఫలితాలు పొందుతారు.

**వైశాఖ :**(ఏప్రిల్ 18 నుంచి మే 16) ఖరీదైన వస్తు వాహనాలు కొంటారు. అనేక రంగాల నుండి ధనదాయం ఉంటుంది. దృష్టి లోపం కలుగుతుంది. అధికారులతో గొడవలు మనశ్శాంతిని కోల్పోతారు. ఉన్నత పదవులను, సంఘంలో గౌరవాన్ని పొందుతారు. సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుంది. అత్యధిక శ్రమతో అత్యల్ప ఫలితం లభిస్తుంది.

**అధిక జ్యేష్ఠ మాసం:** (మే 17 నుంచి జూన్ 15 )కష్ట నష్టాలు ఏర్పడతాయి. దూర సంచారం వలన ధన వ్యయం కలుగుతుంది. సమయానికి తిండి తినకపోవుట వల్ల వ్యాధులు వచ్చే అవకశం ఉంది. ప్రభుత్వం నుండి ఇబ్బందులుంటాయి.

**నిజ జ్యేష్ఠ మాసము:**(జూన్ 16 నుంచి జూలై 14) కోపం వలన అనవసరంగా గొడవలు, ఉంటాయి. భూ, భవనాల వలన లాభం, సోదరులకు మంచిది. ఖర్చులు అధికంగా ఉంటాయి. భార్యా తరుపున సహాయ సహకారాలు కలసివస్తాయి.

**ఆషాఢమాసం:**(జూలై 15 నుంచి ఆగస్టు 12) వస్తువులను పోగొట్టుకోవడం, కళత్రంలో గొడవలు ఉండవచ్చు. ఊహించని రీతిలో ఒక ఖర్చులు ఉంటాయి. అత్యధిక శ్రమతో అత్యల్ప ఫలితం లభిస్తుంది.

**శ్రావణ మాసం:**(ఆగస్టు13 నుంచి సెప్టెంబర్ 11)పోటీలలో పరిక్షలో విజయం లభిస్తుంది. కమ్యూనికేషన్స్ సంబంధించి ప్రయోజనకరమైన ఫలితాలుంటాయి. శారీరక రుగ్మతతో పాటు ఇతరుల వలన భాదలు, ఉంటాయి.

**భాద్రపద మాసం:** (సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 10) దేశ సంచారం వల్ల శారీరక, మానసిక, నలత, ఏర్పడుతుంది. ప్రభుత్వం నుండి ఇబ్బందులుంటాయి. తండ్రికి అంత మంచిది కాదు. ఏదో ఒక రకమైన మానసిక ఆందోళన ఉంటుంది.

**ఆశ్వీయుజ మాసం:**(అక్టోబర్ 11 నుంచి నవంబర్ 9)ఎక్కువ స్థిర చిత్తత ఉండదు. సంతానానికి, తల్లి దండ్రులకు గడ్డు రోజులు, చిన్న చిన్న విషయములకు కూడా కోపపడవలసి వస్తుంది. ఖర్చు ఎక్కువగా ఉంటుంది. అత్యధిక శ్రమతో అత్యల్ప ఫలితం లభిస్తుంది.

**కార్తీక మాసం:** (నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8)బాధలన్నీ తొలగిపోయి. వృత్తి వ్యాపారాలలో మేలైన ఫలితం లభిస్తుంది. ధనాదాయం బాగా ఉంటుంది. ఇంటిలో శుభ కార్యాలు జరుగుతాయి. ఊహించని రీతిలో ఖర్చులుంటాయి.

**మార్గశిర మాసం:**(డిసెంబర్ 9 నుంచి జనవరి 7 2027) ఎక్కువ గొడవలు ఉంటాయి. జీర్ణకోశవ్యాధులు విభిన్న మార్గాలలో బాధలు ఉంటాయి. ధనాదాయం బాగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి.

**పుష్య మాసం:** (జనవరి 8 2027 నుంచి ఫిబ్రవరి 6 2027)అనవసరపు గొడవలు, సంతానానికి చేటు, మృత వార్తా, శ్రవణం ఉంటుంది. సుఖ శాంతుల లోపంతో పాటు శారీరక మానసిక ఆధోళనకు గురి అవుతారు. స్త్రీ మూలకంగా గొడవలు ఉంటాయి. బంధు వర్గం నుండి ద్వేషం ఉంటుంది.

**మాఘ మాసం:**(ఫిబ్రవరి 7 2027 నుంచి మార్చి 8 2027) ఖర్చులు ఎక్కు కావడం, అధికారులతో గొడవలు పడడం, బంధు మిత్రులకు దూరం, శస్త్ర చికిత్సకు గురి కావచ్చు. ఋణం ఉంటుంది. కళత్రానికి అనారోగ్య బాధ ఉంటుంది.

**ఫాల్గుణ మాసము:** (మార్చి 9 2027 నుంచి ఏప్రిల్ 6 2027) విద్యారంగంలో మంచి రాణింపు ఉంటుంది. ఆధ్యాత్మిక విషయాలలో పాల్గొంటారు. తండ్రికి అంత మంచి సమయం కాదు. కొన్ని శుభకార్యాలు జరగడం, భోజన ప్రాప్తి ఉంటుంది. ధన నష్టం, విపరీతమైన ఖర్చులు ఉంటాయి. అత్యధిక శ్రమతో అత్యల్ప ఫలితం లభిస్తుంది.

**పునర్వసు 4 పాదము (హే)**
**పుష్యమి 1, 2, 3, 4 పాదములు (హూ, హే,హో. డా)**
**ఆశ్లేష 1,2,3,4 పాదములు (డీ,డూ,డే, డో)**

**చైత్ర:**(మార్చి 19 నుంచి ఏప్రిల్ 17 ) ఖర్చులు ఎక్కువ బంధు మిత్రులతో గొడవలు దూర ప్రయాణం శస్త్రచికిత్స ఋణ బాధలు మానసిక అశాంతి ఆస్తి నష్టం ఉంటాయి. పితృదేవతల అనుగ్రహం మూలంగా ఇబ్బందులు తొలగవచ్చు.



**వైశాఖ :**(ఏప్రిల్ 18 నుంచి మే 16) విద్యారంగంలో మంచి రాణింపు ఉంటుంది. ఆధ్యాత్మిక విషయాలలో పాల్గొంటారు. గాయాలు తగలవచ్చు. ఆహార దోషం, దృష్టి దోషం దగ్గరవారి ఎడబాటు.

**అధిక జ్యేష్ఠ మాసం:** (మే 17 నుంచి జూన్ 15 )నూతన వాహనాలు కొంటారు. ధనం బాగా వస్తుంది.దొంగతనం జరుగుతుంది. దూర ప్రయాణం చేస్తారు. ఉన్నత పదవులు లభిస్తాయి. తండ్రికి అంత మంచిది కాదు. అనవసరమైన గొడవలలో ఇరుక్కుంటారు.

**నిజ జ్యేష్ఠ మాసము:**(జూన్ 16 నుంచి జూలై 14) అనారోగ్యం, ఊహించని రీతి కష్ట నష్టాలు, దూర సంచారం, ఖర్చులు, శుభ కార్యములకై ఖర్చు ఉంటుంది. అనవసరపు ఖర్చులను ఇస్తాడు. తండ్రికి అంత మంచిది కాదు.

**ఆషాఢమాసం:**(జూలై 15 నుంచి ఆగస్టు 12) కోపం, అనవసరంగా గొడవలు ఉంటాయి. దృష్టిలోపం, విరోధం ఉంటుంది. అధికారులతో గొడవలు మనశ్శాంతి కొరవడుతుంది. ఖర్చులు అధికంగా ఉంటాయి. వేళకు సరియైన తిండి దొరకదు. నరాలకు సంబంధించిన వ్యాధుల వలన బాధ ఉంటుంది.

**శ్రావణ మాసం:**(ఆగస్టు13 నుంచి సెప్టెంబర్ 11)వస్తువులను పోగొట్టుకోవడం, కళత్రంతో గొడవలు ఉండవచ్చు. తండ్రికి అంత మంచిది కాదు. ధనాదాయం బాగా ఉన్నట్లే ఉన్నా ధన నష్టం కూడా ఉంటుంది.

**భాద్రపద మాసం:** (సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 10) పోటీలలో విజయం లభిస్తుంది. కమ్యూనికేషన్స్ సంబంధించి ప్రయోజనకరమైన ఫలితాలు ఉంటాయి. శుభకార్యాలు, సాహస కార్యాలు చేస్తారు. భూ, భవనముల వలన లాభం, సోదరులకు మంచిది. శారీరక రుగ్మతలతో పాటు ఇతరుల వలన బాధలు ఉంటాయి.

**ఆశ్వీయుజ మాసం:**(అక్టోబర్ 11 నుంచి నవంబర్ 9)దేశ సంచారం శారీరక, మానసిక నలత ఏర్పడుతుంది. మానసిక అశాంతి ఉంటుంది. తండ్రికి అంత మంచిది కాదు. ఏదో ఒక రకమైన మానసిక ఆందోళన ఉంటుంది.

**కార్తీక మాసం:** (నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8)స్థిర చిత్తత ఉండదు. సంతానానికి, తల్లిదండ్రులకు గడ్డురోజులు, చిన్న చిన్న విషయాలకు కూడా కోపపడవలసి వస్తుంది. ఉద్యోగ భంగం, పనిలో ఎక్కువ అడ్డంకులు ఉంటాయి. జీవితం క్రమ బద్ధంగా సాగదు. అధిక ఖర్చులుంటాయి.

**మార్గశిర మాసం:**(డిసెంబర్ 9 నుంచి జనవరి 7 2027) బాధలన్నీ తొలగిపోయి. వృత్తి వ్యాపారాలలో మేలైన ఫలితం లభిస్తుంది. చిన్న చిన్న విషయాలకు కూడా కోపపడవలసి వస్తుంది. ఒక రకమైన మానసిక ఆందోళన ఉంటుంది.

**పుష్య మాసం:** (జనవరి 8 2027 నుంచి ఫిబ్రవరి 6 2027)ఎక్కువ గొడవలు ఉంటాయి. జీర్ణకోశవ్యాధులు విభిన్న మార్గాలలో బాధలు ఉంటాయి. ధనాదాయం బాగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి.

**మాఘ మాసం:**(ఫిబ్రవరి 7 2027 నుంచి మార్చి 8 2027) అనవసరపు గొడవలు, సంతానానికి చేటు, మృత వార్తా శ్రవనం ఉంటుంది. సుఖ శాంతుల లోపంతో పాటు శారీరక మానసిక శ్రమకు గురి అవుతారు. స్త్రీ మూలకంగా గొడవలు ఉంటాయి. బంధు వర్గం నుండి ద్వేషం ఉంటుంది. తండ్రికి అంత మంచిది కాదు.

**ఫాల్గుణ మాసము:** (మార్చి 9 2027 నుంచి ఏప్రిల్ 6 2027) ఖర్చులు ఎక్కువ కావడం, అధికారులతో గొడవలు పడడం, బంధు మిత్రులకు దూరం. శస్త్ర చికిత్సకు గురి కావచ్చు. ఋణ ఉంటుంది. కళత్రానికి అనారోగ్య బాధ ఉంటుంది. భూ భవనాల మూలంగా లాభం ఉంటుంది.

## సింహరాశి

**మఖ 4 పాదములు (మా, మీ, మూ, మే)**
**పుబ్బ 1, 2, 3, 4 పాదములు (మో, టా, టీ, టూ)**
**ఉత్తర 1వ పాదము (టే)**



**చైత్ర :**(మార్చి 19 నుంచి ఏప్రిల్ 17 ) అనవసరపు గొడవలు మృతవార్తా శ్రవణం, సంతానానికి ఇబ్బందులు శాంతి లోపం ఉంటుంది. స్త్రీలతో గొడవలు ఉంటాయి. బంధు వర్గంలో విద్వేషాలుంటాయి. అధిక ఖర్చులు ఉంటాయి.

**వైశాఖ :**(ఏప్రిల్ 18 నుంచి మే 16) ఖర్చులు ఎక్కువకావడం, అధికారులతో గొడవలుపడడం, బంధు మిత్రులకు దూరం, కంటి జబ్బులు, పైత్య ప్రకోపం రక్త దోషం. ఉద్యోగ భంగం లేదా అధికారుల నుండి శిక్ష పొందవచ్చు. పనిలో ఎక్కువ అడ్డంకులు ఉంటాయి. అధిక ఖర్చులు ఉంటాయి.

**అధిక జ్యేష్ఠ మాసం:** (మే 17 నుంచి జూన్ 15 )విద్యారంగంలో మంచి రాణింపు ఉంటుంది. ఆధ్యాత్మిక విషయాలలో పాల్గొంటారు. ప్రతి చిన్న పనికి చాలా శ్రమ పడవలసి ఉంటుంది. తల్లికి అంత మంచిదికాదు. వ్యాధులు తీవ్రత తగ్గుముఖం పడతాయి.

**నిజ జ్యేష్ఠ మాసము:**(జూన్ 16 నుంచి జూలై 14) ఖరీదైన వస్తు వాహనాలు కొంటారు. అనేక రంగాల నుండి ధనాదాయం, గాయాలు తగులవచ్చు. దృష్టిదోషం దగ్గరవారి ఎడబాటు, ఖర్చు ఎక్కువ, ఉన్నత పదవులను సంఘంలో గౌరవాన్ని పొందుతారు. పెద్దల అనుగ్రహంతో అన్ని పనులు చక్కగా సాగుతాయి.

**ఆషాఢమాసం:**(జూలై 15 నుంచి ఆగస్టు 12) అనారోగ్యం, ఊహించని రీతి కష్ట నష్టములు, దూర సంచారం, ఖర్చులు, గాయాలు తగలవచ్చు. మంచి వాహనాలు కొంటారు. నివాస స్థలానికి దూరంగా సంచరించ వలసి వస్తుంది. ఎన్నో కష్టాలను ఎదుర్కొనవలసి ఉంటుంది.

**శ్రావణ మాసం:**(ఆగస్టు13 నుంచి సెప్టెంబర్ 11) కోపము, అనవసరంగా గొడవలు ఉంటాయి. దృష్టి లోపం, విరోధం ఉంటుంది. అధికారులతో గొడవలు మనశ్శాంతి కొరవడుతుంది. ఖర్చులు అధికంగా ఉంటాయి. వేళకు సరియైన తిండి దొరకదు. నరాలకు సంబంధించిన వ్యాధుల వలన బాధ ఉంటుంది.

**భాద్రపద మాసం:** (సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 10)వస్తువులను పోగొట్టుకోవడం, కళత్రంతో గొడవలు ఉండవచ్చు. దూరదేశం నుండి ప్రభుత్వం నుండి గౌరవ మర్యాదలు, సన్మానాలు ఉంటాయి. మంచి వాహనాలు కొంటారు. శారీరక సుఖాలను మెండుగా అందుతాయి. మంచి ధనాదాయం, ఉన్నత పదవులను పొందే అవకాశం కలదు.

**ఆశ్వీయుజ మాసం:**(అక్టోబర్ 11 నుంచి నవంబర్ 9)పోటీలలో విజయం లభిస్తుంది. కమ్యూనికేషన్సు సంబంధించి ప్రయోజనకరమైన ఫలితాలుంటాయి. శుభకార్యాలు, సాహస కార్యాలు చేస్తారు. భూ, భవనాల వలన లాభ, సోదరులకు మంచిది. ధనాదాయం బాగా ఉన్నట్లే ఉన్నా ధననష్టం కూడా ఉంటుంది. శుభకార్యములకై ఖర్చు ఉంటుంది.

**కార్తీక మాసం:** (నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8) దేశ సంచారం, శారీరక, మానసిక నలత, ఏర్పడుతుంది. శాంతి ఉంటుంది. చెడు వ్యవసనాలకు లోను అవుతారు. ఆస్తి చెగిపోవచ్చు. తీవ్రమైన ఆపదలకు గురి అవుతారు. ప్రమాదాలకు గురి కావడం మరణం వంటి బాధలు ఉంటాయి.

**మార్గశిర మాసం:**(డిసెంబర్ 9 నుంచి జనవరి 7 2027) స్థిరచిత్తత ఉండదు. సంతానానికి, తల్లిదండ్రులకు గడ్డురోజులు, మానసిక అశాంతి ఉంటుంది. తల్లిదండ్రులు ఆరోగ్యానికి, మేనమామలకు చెడు కాలం, సహాయ సహకారాలు అందించడం, జీవితం మొత్తం క్రమ బద్ధంగా సాగదు. అధిక ఖర్చులు ఉంటాయి.

**పుష్య మాసం:** (జనవరి 8 2027 నుంచి ఫిబ్రవరి 6 2027)బాధలన్నీ తొలగిపోయి. వృత్తి, వ్యాపారాలలో మేలైన ఫలితం లభిస్తుంది. చిన్న చిన్న విషయాలకు కూడా కోపపడవలసి వస్తుంది. ఖర్చు ఎక్కువగా ఉంటుంది. సంతానానికి, మేనమామకు మేలైన కాలం కాదు. విద్య, వైజ్ఞానిక రంగాలలో మంచి ప్రావీణ్యం, పేరు ప్రతిష్టలు పొందుతారు.

**మాఘ మాసం:**(ఫిబ్రవరి 7 2027 నుంచి మార్చి 8 2027) ఎక్కువ గొడవలుంటాయి. జీర్ణకోశవ్యాధులు విభిన్న మార్గాలలో బాధలుంటాయి. ధనాదాయం బాగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. శుభ ఫలితాలను పొందవచ్చు. కోరినవన్ని సమకూరుతాయి.

**ఫాల్గుణ మాసము:** (మార్చి 9 2027 నుంచి ఏప్రిల్ 6 2027) అనవసరపు గొడవలు, సంతానానికి చేటు, మృత వార్తా శ్రవణం ఉంటుంది. సుఖ శాంతుల లోపంతో పాటు శారీరక మానసిక వ్యధకు గురి అవుతారు. స్త్రీ మూలకంగా గొడవలు ఉంటాయి. బంధు వర్గం నుండి ద్వేషం ఉంటుంది.

## కన్యారాశి

**ఉత్తర 2,3,4 పాదములు (టో,పా,పి)**
**హస 1, 2, 3, 4 పాదములు (పూ, షం, ణా, రా)**
**చిత్త 1,2 పాదములు (పే,పో)**



**చైత్ర :**(మార్చి 19 నుంచి ఏప్రిల్ 17 ) ఆర్థిక రంగంలోను ఉంటుంది. కుటుంబంలో గొడవలు, జీర్ణకోశ వ్యాధులు ఉంటాయి. ధనాదాయం బాగుండి ఇంట్లో శుభకార్యక్రమాలు జరుగుతాయి. తల్లికి అంత మంచిదికాదు. అపనిందనలకు గురి అవుతారు. ప్రమాదాలు జరుగవచ్చు.

**వైశాఖ :**(ఏప్రిల్ 18 నుంచి మే 16)అనవసరపు గొడవలు, సంతానానికి చేటు, మృత వార్తా శ్రవణం ఉంటుంది. ధనాదాయం ఉంటుంది. అనుకొన్నవి సాధిస్తారు. దూర ప్రయాణాలు లాభసాటిగా ఉంటాయి. స్థిరాస్తులు సమకూరుతాయి. స్త్రీ మూలకంగా గొడవలు ఉంటాయి. బంధు వర్గం నుండి ద్వేషం ఉంటుంది. దేవతల మరియు తల్లి దండ్రుల అనుగ్రహానికి పాత్రుల్ని చేస్తాడు.

**అధిక జ్యేష్ఠ మాసం:** (మే 17 నుంచి జూన్ 15 )ఖర్చులు ఎక్కువకావడం, అధికారులతో గొడవలు పడడం, బంధుమిత్రులకు దూరం అవుతారు. పితృ దేవతల మరియు తల్లి దండ్రుల అనుగ్రహానికి పాత్రుల్ని చేస్తాడు. విద్యార్థనతో పాటు ధన సంపాదనలో ఎలాంటి లోటు ఉండదు. ఆలోచనా జ్ఞానం, నశిస్తుంది.

**నిజ జ్యేష్ఠ మాసము:**(జూన్ 16 నుంచి జూలై 14) విద్యారంగంలో మంచి రాణింపు ఉంటుంది. ఆధ్యాత్మిక విషయాలలో పాల్గొంటారు. అనారోగ్యం వలన భాధలకి గురిఅవతారు. ప్రతి చిన్న పనికి చాలా శ్రమ పడవలసి ఉంటుంది. తల్లికి అంత మంచిదికాదు. ఆస్తులు కరగవచ్చు. ప్రమాదాలకు గురికావడం.

**ఆషాఢమాసం:**(జూలై 15 నుంచి ఆగస్టు 12) ఖరీదైన వస్తు వాహనాలు కొంటారు. అనేక రంగాల నుండి ధనాదాయం, ఉన్నత పదవులను సంఘంలో గౌరరవాన్ని అందిస్తాడు. సంప్రదాయాల పట్ల గౌరవం ఉంటుంది. తల్లికి అంత మంచిది కాదు. ఆస్తులు కరుగవచ్చు. పితృదేవతల, అనుగ్రహం బాగా కలసి వస్తుంది. వారి ఆశీర్వచనంతో అన్ని పనులు చక్కగా సాగుతాయి.

**శ్రావణ మాసం:**(ఆగస్టు13 నుంచి సెప్టెంబర్ 11) అనారోగ్యం, ఊహించని రీతి కష్టనష్టాలు, దూర సంచారం, ఖర్చులు లాభ కరమైన దూర ప్రయాణాలు చేస్తారు. నివాస స్థలానికి దూరంగా సంచరించ వలసి వస్తుంది. ఎన్నో కష్టాలను ఎదుర్కొనవలసి ఉంటుంది.

**భాద్రపద మాసం:** (సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 10)కోపం, గొడవలు ఉంటాయి. ఆహారంలో దోషం, దృష్టి దోషం దగ్గరవారి ఎడబాటు, ఖర్చులు అధికంగా ఉంటాయి. వేళకు సరియైన తిండి దొరకదు. నరాలకు సంబంధించిన వ్యాధులవలన బాధ ఉంటుంది. తల్లికి అంత మంచిది కాదు. భార్యామూలక సహాయసహకారాలు అందివస్తాయి.

**ఆశ్వీయుజ మాసం:**(అక్టోబర్ 11 నుంచి నవంబర్ 9)వస్తువలను పోగొట్టుకోవడం, కళత్రంతో గొడవలు ఉండవచ్చు. దృష్టి లోపం, విరోధం ఉంటంది. అధికారులతో గొడవలు మనశ్శాంతి కొరవడుతుంది. పదవులను పొందే అవకాశం కలదు. తీవ్రమైన ఆపదలకు గురి అవుతారు.

**కార్తీక మాసం:** (నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8)పోటీలలో విజయం లభిస్తుంది. కమ్యూనికేషన్స్ సంబంధించి ప్రయోజనకరమైన ఫలితాలు ఉంటాయి. శభకార్యాలు, సాహస కార్యాలు చేస్తారు. భూ, భవనముల వలన లాభం, సోదరులకు మంచిది. ధనాదాయం బాగా ఉన్నట్లే ఉన్నా, ధననష్టం కూడా ఉంటుంది. తల్లికి అంత మంచిది కాదు.

**మార్గశిర మాసం:**(డిసెంబర్ 9 నుంచి జనవరి 7 2027) దేశ సంచారం, శారీరక, మానసిక నలత ఏర్పడుతుంది. శుభకార్యాలు, సాహస కార్యాలు చేస్తారు. భూ, భవనాల వలన లాభం, సోదరులకు మంచిది. అధికారులు అనాదరణకు, ఆగ్రహానికి గురి అవుతారు. వృథా ఖర్చులు ఉంటాయి. చెడు వ్యసనాలకు లోనవుతారు. ఆస్తి కరిగిపోవచ్చు తల్లికి అంత మంచిదికాదు.

**పుష్య మాసం:** (జనవరి 8 2027 నుంచి ఫిబ్రవరి 6 2027)స్థిర చిత్తత ఉండదు. సంతానానికి, తల్లిదండ్రులకు గడ్డురోజులు, మానసిక అశాంతి ఉంటుంది. గాయములు మిత్రులు కూడా శత్రువుల వలె ప్రవర్తిస్తారు. సుఖశాంతులు లభిస్తాయి. శక్తి సామర్థ్యాలు బాగా ప్రదర్శిస్తారు. తల్లి దండ్రులు ఆరోగ్యానికి, మేన మామలకు చెడు కాలం. తల్లికి అంత మంచిదికాదు.

**మాఘ మాసం:**(ఫిబ్రవరి 7 2027 నుంచి మార్చి 8 2027) బాధలన్నీ తొలగిపోయి. వృత్తి వ్యాపారాలలో మేలైన ఫలితం లభిస్తుంది. చిన్న చిన్న విషయాలకు కూడా కోపపడవలసి వస్తుంది. ఖర్చు ఎక్కువగా ఉంటుంది. తెలివి బాగా పని చేసినా, ధన సంపాదన విషయంలో అంత మంచి ఫలితాలుండవు. సంతానానికి, మేనమామకు మేలైన కాలం కాదు. తల్లికి అంత మంచిదికాదు.

**ఫాల్గుణ మాసము:** (మార్చి 9 2027 నుంచి ఏప్రిల్ 6 2027) ఎక్కువ గొడవలు ఉంటాయి. జీర్ణకోశవ్యాధులు విభిన్న మార్గాలలో బాధలు ఉంటాయి. ధనాదాయం బాగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. శుభ ఫలితాను ఇస్తాడు. కోరినవన్ని, సమ కూరుతాయి. ఉద్యోగాభివృద్ధి ఉంటుంది. ధైర్య సాహసాలు ప్రదర్శిస్తారు.

# శ్రీ పరాభవ నామ సంవత్సర రాశి ఫలాలు 2026-27

## తులారాశి

**చిత్త 3, 4 పాదములు (రా, రి)**
**స్వాతి 1, 2, 3, 4 పాదములు (రూ, రే, రో, త)**
**విశాఖ 1, 2, 3 పాదములు (తీ, తూ, తే)**



**చైత్ర :** (మార్చి 19 నుంచి ఏప్రిల్ 17 ) బాధలు తగ్గి వ్యాపార అభివృద్ధి ఉంటుంది. ధన సంపాదన బాగానే ఉంటుంది. సంతానానికి మేనమామలకి మంచి కాలం కాదు. క్రమం క్రమంగా చికాకు పెరుగుతుంది. తల్లిదండ్రుల అనుగ్రహం ఉంటే ఇబ్బందుల నుండి తప్పుకోవచ్చు.

**వైశాఖ :** (ఏప్రిల్ 18 నుంచి మే 16)ఎక్కువ గొడవలు ఉంటాయి. ప్రయత్న లోపం లేకున్నా ఫలితలోపం ఉంటుంది. దొంగతనం జరుగవచ్చు. దూర ప్రయాణం ఉంటుంది.

**అధిక జ్యేష్ఠ మాసం:** (మే 17 నుంచి జూన్ 15 )అనవసరపు గొడవలు ఉంటాయి. స్త్రీ మూలకంగా గొడవలు ఉంటాయి. బంధు వర్గం నుండి ద్వేషం ఉంటుంది. ప్రతి చిన్న విషయం భూతం లాగా భయపెడుతుంది.

**నిజ జ్యేష్ఠ మాసము:** (జూన్ 16 నుంచి జూలై 14) విద్యారంగంలో మంచి రాణింపు ఉంటుంది. ఆధ్యాత్మిక విషయాలలో పాల్గొంటారు. ధనాదాయం ఉంటుంది. అనుకొన్నవి సాధిస్తారు. దూర ప్రయానాలు లాభసాటిగా ఉంటాయి. పితృ దేవతల మరియు తల్లి దండ్రుల అనుగ్రహానికి పాత్రులు అవుతారు.

**ఆషాఢమాసం:** (జూలై 15 నుంచి ఆగస్టు 12) విద్యారంగంలో మంచి రాణింపు ఉంటుంది. ప్రతి చిన్న పనికి శ్రమ పడవలసి ఉంటుంది. తల్లికి అంత మంచిది కాదు. భార్య మూలకంగా సహాయ సహకారాలు అందుతాయి. కొన్ని ఇబ్బందులు పడిన ఈ నెల బాగానే ఉంటుంది.

**శ్రావణ మాసం:** (ఆగస్టు13 నుంచి సెప్టెంబర్ 11) ఖరీదైన వస్తు వాహనాలు కొంటారు. అనేక రంగాల నుండి ధనా దాయం ఉంటుంది. అనారోగ్యం సమస్యలు తీవ్రంగా బాధిస్తాయి. ఉన్నత పదవులను వలన సంఘంలో గౌరవాన్ని అందిస్తారు. సంప్రదాయాల పట్ల గౌరవం ఉంటుంది.

**భాద్రపద మాసం:** (సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 10) ఊహించని రీతి కష్టనష్టాలు ఉంటాయి. విద్యా, వినోద, కార్యక్రమలలో పాల్గొంటారు. పితృ దేవతల మరియు తల్లి దండ్రుల అనుగ్రహానికి పాత్రులు అవుతారు.

**ఆశ్వీయుజ మాసం:** (అక్టోబర్ 11 నుంచి నవంబర్ 9)కోపం వల్ల అనవసరంగా గొడవలు ఉంటాయి. గాయాలు తగులవచ్చు. ఖర్చులు అధికంగా ఉంటాయి. వేళకు సరియైన తిండి దొరకదు. భార్యామూలక సమాయ సమకారాలు అందివస్తాయి.

**కార్తీక మాసం:** (నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8)వస్తువులను పోగొట్టుకోవడం, కళత్రంలో గొడవలు ఉంటాయి. అధికారులతో గొడవలు మనశ్శాంతి కోల్పోవడం జరుగుతుంది. మీ పని చురెకుగా సాగదు. ధనవ్యయం, దుష్ట సహవాసం వలన కష్ట నష్టాలుంటాయి.

**మార్గశిర మాసం:** (డిసెంబర్ 9 నుంచి జనవరి 7 2027) పోటీలలో విజయం లభిస్తుంది. కమ్యూనికేషన్ సంబంధించి ప్రయోజనకరమైన ఫలితాలు ఉంటాయి. విద్యార్జనతో పాటు ధన సంపాదనలో ఎలాంటి లోటు ఉండదు. విద్యారంగంలో రాణింపు ఉంటుంది. మేనమామకు అంత మంచిది కాదు.

**పుష్య మాసం:** (జనవరి 8 2027 నుంచి ఫిబ్రవరి 6 2027)దేశ సంచారం, శారీరక, మానసిక నలత, ఏర్పడుతుంది. శుభకార్యాలలో సాహస కార్యాలు చేస్తారు. భూ భవనాలు వలన లాభం, సోదరులకు మంచిది. అధికారులు అనాదరణకు, ఆగ్రహానికి గురి అవుతారు. ఉద్యోగంలో, రాజకీయాలలో బాగా రాణిస్తారు.

**మాఘ మాసం:** (ఫిబ్రవరి 7 2027 నుంచి మార్చి 8 2027) స్థిరచిత్తత ఉండదు. సంతానానికి, తల్లిదండ్రులకు గడ్డు రోజులు, మానసిక అశాంతి ఉంటుంది. మిత్రులు కూడా శత్రువుల వలె ప్రవర్తిస్తారు. సుఖ శాంతులు లభిస్తాయి.

**ఫాల్గుణ మాసము:** (మార్చి 9 2027 నుంచి ఏప్రిల్ 6 2027) బాధలన్నీ తొలగిపోయి వృత్తి వ్యాపారాలలో మేలైన ఫలితం లభిస్తుంది. చిన్న చిన్న విషయాలకు కూడా కోపపడవలసి వస్తుంది. సంతానానికి, మేనమామకు మేలైన కాలం కాదు. ఉద్యోగంలో రాజకీయాలలో బాగా రాణిస్తారు. విద్యార్జనతో పాటు దనసంపాదనలో ఎలాంటి లోటు ఉండదు.

## వృశ్చికరాశి

**విశాఖ 4 పాదము (తో)**
**అనూరాధ 1, 2, 3, 4 పాదములు (నా, నీ, నూ, నే)**
**జ్యేష్ఠ 1, 2, 3,4 పాదములు (నో,యా,యీ,యూ)**



**చైత్ర :** (మార్చి 19 నుంచి ఏప్రిల్ 17 ) స్థిర చిత్తం ఉండదు. సంతానానికి తల్లి దండ్రులకు గడ్డు రోజులు. మిత్రులతో విభేదం వస్తుంది. విద్యా, వైజ్ఞానిక రంగాలలో పనిచేసే వారికి మంచి ఫలితాలు వస్తాయి. విద్యార్థులు కష్టపడి విజయాన్ని సాధిస్తారు.

**వైశాఖ :**(ఏప్రిల్ 18 నుంచి మే 16)బాధలన్నీ తొలగిపోయి. వృత్తి వ్యాపారాలలో మేలైన ఫలితం ఉంటుంది. తెలివిగా పనిచేసినా ధన సంపాదన లభిస్తుంది. కొన్ని శుభకార్యాలు విషయంలో అనుకూల ఫలితాలు ఉండవు.

**అధిక జ్యేష్ఠ మాసం:** (మే 17 నుంచి జూన్ 15 )ఎక్కువ గొడవలు ఉంటాయి. జీర్ణకోశ వ్యాధులు విభిన్న మార్గాలలో బాధలు ఉంటాయి. తండ్రికి అంత మంచి సమయం కాదు. కొన్ని శుభకార్యాలు జరుగుతాయి. శుభఫలితాలను ఇస్తాడు.

**నిజ జ్యేష్ఠ మాసము:** (జూన్ 16 నుంచి జూలై 14) అనవసరపు గొడవలు, సంతానానికి చేటు, మృత వార్తా శ్రవణ ఉంటుంది. ప్రయత్న లోపం లేకున్నా ఫలితలోపం ఉంటుంది. దొంగతనం జరగవచ్చు

**ఆషాఢమాసం:** (జూలై 15 నుంచి ఆగస్టు 12)ఖర్చులు ఎక్కువ కావడం. అధికారులతో గొడవలు పడడం, బంధు మిత్రులకు సహాయసకరాలు అందుతాయి.

**శ్రావణ మాసం:** (ఆగస్టు13 నుంచి సెప్టెంబర్ 11) విద్యారంగంలో మంచి రాణింపు ఉంటుంది. ధనాదాయం ఉంటుంది. అనుకున్నవి సాధిస్తారు. దూర ప్రయాణాలు లాభసాటిగా ఉంటాయి. స్థిరాస్తులు సమకూరతాయి. వ్యాధులు తీవ్రత తగ్గుముఖం పడుతుంది.

**భాద్రపద మాసం:** (సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 10) ఖరీదైన వస్తు వాహనాలు కొంటారు. ఉన్నత పదవులను పొందుతారు. సంఘంలో గౌరవాన్ని అందిస్తారు. సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుంది.

**ఆశ్వీయుజ మాసం:** (అక్టోబర్ 11 నుంచి నవంబర్ 9)అనారోగ్యం, ఊహించని రీతి కష్ట నష్టాలు, దూర సంచారం, ఖర్చులు, ఎక్కువావుతాయి. అనారోగ్యం వల్ల తీవ్ర భాధకు గురిఅవుతారు. నివాస స్థలానికి దూరంగా సంచరించవలసి వస్తుంది.

**కార్తీక మాసం:** (నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8)కోపం, అనవసరంగా గొడవలు ఉంటాయి. గాయాలు తగులవచ్చు. వారసత్వంగా వచ్చిన ఆస్తులను అమ్ముకోవడం, విదేశీ వాసం, అధికారుల ఆగ్రహానికి గురికావడం. కళ్ళ నొప్పులు, పశువుల వలన కీడు, అవమానం, అపనిందలు పడటం వంటివి జరుగుతాయి.

**మార్గశిర మాసం:** (డిసెంబర్ 9 నుంచి జనవరి 7 2027) వస్తువులను పోగొట్టుకోవడం, కళత్రంతో గొడవలు ఉండవచ్చు. ఆధ్యాత్మిక విషయాలలో పాల్గొంటారు. సంతానానికి చింత ఉంటుంది.

**పుష్య మాసం:** (జనవరి 8 2027 నుంచి ఫిబ్రవరి 6 2027) పోటీలలో విజయం లభిస్తుంది. కమ్యూనికేషన్స్కు సంబంధించి ప్రయోజనకరమైన పలితాలు ఉంటాయి. దృష్టిలోపం, విరోధం, ఉంటుంది. అధికారులతో గొడవలు మనశ్శాంతి కోల్పోవడం జరుగుతుంది. విద్యా రంగంలో రాణింపు ఉంటుంది.

**మాఘ మాసం:** (ఫిబ్రవరి 7 2027 నుంచి మార్చి 8 2027) దేశ సంచారం, శారీరక, మానసిక, నలత, ఏర్పడుతుంది. శుభకార్యాలు, సాహస కార్యాలు చేస్తారు. భూ, భవనాల వలన లాభం, సోదరులకు మంచిది. అధికారుల అనాదరణకు, ఆగ్రహానికి గురి అవుతారు.

**ఫాల్గుణ మాసము:** (మార్చి 9 2027 నుంచి ఏప్రిల్ 6 2027) స్థిర చిత్తత ఉండదు. సంతానానికి తల్లిదండ్రులకు గడ్డు రోజులు, మానసిక అశాంతి ఉంటుంది. తల్లిదండ్రులు ఆరోగ్యానికి, మేన మామలకు చెడు కాలం.

## ధనస్సురాశి

**మూల 1,2,3,4 పాదములు (యే,యో,బా,బి)**
**పూర్వాషాడ 1,2,3,4 పాదములు (బూ.దా.భా.ఢా)**
**ఉత్తరాషాడ 1 పాదము (బే)**



**చైత్ర :** (మార్చి 19 నుంచి ఏప్రిల్ 17 ) దేశ సంచారం శారీరక నలత సోదరులతో మంచి అనుబంధం, వృధా ఖర్చులు గృహ నిర్మాణం వస్తువులు కొనుగోలు చేస్తారు. ఉద్యోగంలో కొంత వరకు ఇబ్బందులు ఉండవు.

**వైశాఖ :** (ఏప్రిల్ 18 నుంచి మే 16)స్థిర చిత్తత ఉండదు. సంతానానికి తల్లి దండ్రులకు గడ్డు రోజులుగా ఉంటాయి. ఋణ భాదలు కలుగుతాయి. కళత్రానికి అనారోగ్య బాధ ఉంటుంది. విదేశీవాసం, అధికారుల ఆగ్రహమునకు గురిఅవ్వుతారు.

**అధిక జ్యేష్ఠ మాసం:** (మే 17 నుంచి జూన్ 15 ) బాధలన్నీ తొలగిపోయి. వృత్తి వ్యాపారాలలో మేలైన ఫలితం లభిస్తుంది. అనారోగ్యన్నికి గురిఅవుతారు. వారసత్వంగా వచ్చిన ఆస్తులను అమ్ముకోవడం.

**నిజ జ్యేష్ఠ మాసము:** (జూన్ 16 నుంచి జూలై 14) ఎక్కువ గొడవలు ఉంటాయి. జీర్ణకోశ వ్యాధులు, విభిన్న మార్గాలలో బాధలు ఉంటాయి. తండ్రికి అంత మంచి సమయం కాదు. గృహ నిర్మాణం మొదలు పెట్టె అవకశం ఉంటుంది. నాలుగు వైపుల నుండి రాబడి ఉంటాయి. విద్య, వైజ్ఞానిక రంగాలలో మంచి ప్రావీణ్యం పేరు ప్రతిష్ఠలు ఉంటాయి.

**ఆషాఢమాసం:** (జూలై 15 నుంచి ఆగస్టు 12)అనవసరపు గొడవలు, సంతానానికి చేటు, మృత వార్తా శ్రవణం ఉంటుంది. తండ్రికి అంత మంచి సమయం కాదు. గౌరవ మర్యాదలు నశిస్తాయి.

**శ్రావణ మాసం:** (ఆగస్టు13 నుంచి సెప్టెంబర్ 11) ఖర్చులు ఎక్కువ కావడం. అధికారులతో గొడవలు పడడం, బంధు మిత్రులకు దూరం, ప్రయత్న లోపం లేకున్నా ఫలితలోపం ఉంటుంది. దొంగతనం జరగవచ్చు. దూర ప్రయాణం ఉంటుంది. అవమానము అపనింద ఉంటుంది.

**భాద్రపద మాసం:** (సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 10) విద్యారంగంలో మంచి రాణింపు ఉంటుంది. ఆధ్యాత్మిక విషయాలలో పాల్గొంటారు. ప్రయత్న లోపం లేకున్నా ఫలితలోపం ఉంటుంది. దొంగతనం జరగవచ్చు. వ్యాధుల తీవ్రత తగ్గుముఖం పడతాయి. వార సత్వముగా వచ్చిన ఆస్తులను అమ్ముకోవడం.

**ఆశ్వీయుజ మాసం:** (అక్టోబర్ 11 నుంచి నవంబర్ 9)ఖరీదైన వస్తు వాహనాలు కొంటారు. అనేక రంగాల నుండి ధనాదాయం ఉంటుంది. అనుకున్నవి సాధిస్తారు. దూర ప్రయాణాలు లాభసాటిగా ఉంటాయి. స్థిరాస్తులు సమకూరుతాయి. ఉన్నత పదవులను, సంఘంలో గౌరవాన్ని అందిస్తాడు. సంప్రదాయాల పట్ల గౌరవం ఉంటుంది.

**కార్తీక మాసం:** (నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8) అనారోగ్యం వల్ల ఊహించని రీతి కష్ట నష్టాలు ఉంటాయి. దూర సంచారం, ఖర్చులు ఎక్కవ అవుతాయి. భార్యా మూలక సహాయ సహకారాలు అందివస్తాయి. వాహన పశు సంపద కలుగుతుంది.

**మార్గశిర మాసం:** (డిసెంబర్ 9 నుంచి జనవరి 7 2027) కోపం, అనవసరంగా గొడవలు ఉంటాయి. వేళకు సరియైన తిండి దొరకదు. నరాలకు సంబంధించిన వ్యాధుల వలన బాధ ఉంటుంది.

**పుష్య మాసం:** (జనవరి 8 2027 నుంచి ఫిబ్రవరి 6 2027)వస్తువులను పోగొట్టుకోవడం, కళత్రంతో గొడవలు ఉండవచ్చు. గాయాలు తగులవచ్చు. ఆహారంలో దోషం, దృష్టి దోషం, ఉన్నత పదవులు పొందడం ఉంటుంది. అధికారుల ఆగ్రహంకు గురిఅవుతారు.

**మాఘ మాసం:** (ఫిబ్రవరి 7 2027 నుంచి మార్చి 8 2027) పోటీలలో విజయం లభిస్తుంది. కమ్యూనికేషన్స్కు సంబంధించి ప్రయోజనకరమైన ఫలితాలుంటాయి. అధికారులతో గొడవలు మనశ్శాంతి కొరవఅతుంది. ధనాదాయం బాగా ఉన్నట్లే ఉన్నా ధననష్టం కూడా ఉంటుంది. శారీరక రుగ్మతతో పాటు ఇతరుల వలన బాధలు ఉంటాయి.

**ఫాల్గుణ మాసము:** (మార్చి 9 2027 నుంచి ఏప్రిల్ 6 2027) దేశ సంచారం, శారీరక, మానసిక నలత, ఏర్పడుతుంది. భూ, భవనాల వలన లాభం వస్తుంది. సోదరులకు మంచిది. అధికారులు అనాదరణకు, ఆగ్రహానికి గురి అవుతారు.

## మకరరాశి

**ఉత్తరాషాడ 2,3, 4 పాదములు (బో,జా,జి)**
**శ్రవణం 1, 2, 3, 4 పాదములు (జూ,జే, జో, ఖా)**
**ధనిష్ఠ 1,2 పాదములు (గా.గీ)**

**చైత్ర :** (మార్చి 19 నుంచి ఏప్రిల్ 17 ) పోటీలలో విజయం లభిస్తుంది. అధికారులతో గొడవ ఉంటుంది. ధనం ఖర్చు బాగా అవుతుంది. ఆరోగ్యం దెబ్బ తింటుంది. ఆర్థిక ఇబ్బంది అంతగా ఉండదు.

**వైశాఖ :** (ఏప్రిల్ 18 నుంచి మే 16) దేశ సంచారం, శారీరక, మానసిక నలత, ఏర్పడుతుంది. సుఖ శాంతుల లోపంతో పాటు శారీరక మానసిక శ్రమకు గురి అవుతారు. అధికారులు ఆగ్రహానికి గురి అవుతారు. సంతాన మూలక ఆనందం ఉంటుంది.



**అధిక జ్యేష్ఠ మాసం:** (మే 17 నుంచి జూన్ 15 )స్థిరచిత్తత ఉండదు. సుఖ శాంతుల లోపంతో పాటు శారీరక మానసిక శ్రమకు గురి అవుతారు. మేనమామలకు చెడుకాలం. మంచి అభివృద్ధిని పొందుతారు. వాహన పశుసంపద కలుగుతుంది.

**నిజ జ్యేష్ఠ మాసము:** (జూన్ 16 నుంచి జూలై 14) బాధలన్నీ తొలగిపోయి. వృత్తి వ్యాపారాలలో మేలైన ఫలితం లభిస్తుంది. ఋణ భాదలు కలుగుతాయి. సంతానానికి మేనమామకు మైలైన కాలం కాదు. వాయు సంబంధమైన రోగాల వలన బాధలుంటాయి.

**ఆషాఢమాసం:** (జూలై 15 నుంచి ఆగస్టు 12)ఎక్కువ గొడవలు ఉంటాయి. విద్య, వైజ్ఞానిక రంగాలలో మంచి ప్రావీణ్యం వస్తుంది. సంఘంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. అధికారుల ఆదరణ పెరుగుతుంది.

**శ్రావణ మాసం:** (ఆగస్టు13 నుంచి సెప్టెంబర్ 11) అనవసరపు గొడవలు, సంతానానికి చేటు, మృత వార్త, శ్రవణం ఉంటుంది. తండ్రికి అంత మంచి సమయం కాదు. ప్రతి చిన్న విషయం భూతం లాగా భయపెడుతుంది. గౌరవ మర్యాదలు నశిస్తాయి. పదోన్నతి పెరుగుతుంది.

**భాద్రపద మాసం:** (సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 10)ఖర్చులు ఎక్కువ కావడం, అధికారులతో గొడవలు పడడం, బంధు మిత్రులకు దూరం అవుతారు. వృత్తి వ్యాపారాలు పుంజుకుని మరింత ముందుకు సాగుతాయి. ధన వ్యవహారాలు ఆశజానాకంగా ఉంటాయి. ఉద్యోగస్తులకు అధికారుల అనుగ్రహంతో అనుకూల మార్పులు చోటుచేసుకుంటాయి.

**ఆశ్వీయుజ మాసం:** (అక్టోబర్ 11 నుంచి నవంబర్ 9)విద్యారంగంలో మంచి రాణింపు ఉంటుంది. ఆధ్యాత్మిక విషయాలలో పాల్గొంటారు. ప్రయత్న లోపం లేకున్నా ఫలితలోపం ఉంటుంది. దొంగతనం జరుగవచ్చు. దూర ప్రయాణం ఉంటుంది. గృహ నిర్మాణం చేపడతారు. వ్యాధుల తీవ్రత తగ్గుముఖం పడుతుంది.

**కార్తీక మాసం:** (నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8) ఖరీదైన వస్తు వాహనాలు కొంటారు. అనేక రంగాల నుండి ధనాదాయం ఉంటుంది. అనుకున్నవి సాధిస్తారు. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. స్థిరాస్తులు సమకూరుతాయి. ఉన్నత పదువులను, సంఘంలో గౌరవాన్ని పొందుతారు.

**మార్గశిర మాసం:** (డిసెంబర్ 9 నుంచి జనవరి 7 2027) అనారోగ్యం, ఊహించని రీతిలో కష్ట నష్టంలు ఉంటాయి. అనుకొన్నవి సాధిస్తారు. భార్యా మూలక సహాయ సహకారాలు అందివస్తాయి. వాహన పశుసంపద కలుగుతుంది.

**పుష్య మాసం:** (జనవరి 8 2027 నుంచి ఫిబ్రవరి 6 2027)కోపం, అనవసరంగా గొడవలు ఉంటాయి. స్థిరాస్తి వివాదాలు రాజీ చేసుకుంటారు. ఉద్యోగస్తులకు సహోద్యోగుల సహాయంతో బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తారు. ఆర్థికంగా అనుకూల వాతావరణం ఉంటుంది. వేళకు సరియైన తిండి దొరకదు.

**మాఘ మాసం:** (ఫిబ్రవరి 7 2027 నుంచి మార్చి 8 2027) వస్తువులను పోగొట్టుకోవడం, కళత్రంతో గొడవలు ఉండవచ్చు. ఆహారంలో దోషం ఉంటుంది. పదోన్నతి పెరుగుతుంది.

**ఫాల్గుణ మాసము:** (మార్చి 9 2027 నుంచి ఏప్రిల్ 6 2027) పోటీలలో విజయం లభిస్తుంది. కమ్యూనికేషన్స్కు సంబంధించి ప్రయోజనకరమైన ఫలితాలు ఉంటాయి. విద్యా రంగంలో రాణింపు ఉంటుంది. మంచి అభివృద్ధి వస్తుంది.

**ధనిష్ఠ 3, 4 పాదములు (గూ,గే,)**
**శతభిషం 1, 2, 3, 4 పాదములు (గో,సా,సీ,సు)**
**పూర్వాభాద్ర 1,2,3 పాదము (సే,సో,దా)**



**చైత్ర :** (మార్చి 19 నుంచి ఏప్రిల్ 17 ) వస్తువులు కొంటారు. కళత్రంతో అన్యోన్యంగా ఉంటారు. ప్రమాదాలను తప్పించుకుంటారు. అప్పులు తీరుస్తారు. సంతానంమూలకంగా ఆనందం పొందుతారు. విద్యలో రాణిస్తారు. ఉన్నత పదవులు కలుగుతాయి.

**వైశాఖ :** (ఏప్రిల్ 18 నుంచి మే 16) పోటీలలో విజయం లభిస్తుంది. కమ్యూనికేషన్స్కు సంబంధించి ప్రయోజనకరమైన ఫలితాలు ఉంటాయి. ధనాదాయం బాగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. ధనాదాయం బాగా ఉన్నట్లే ఉన్నా ధననష్టం కూడా ఉంటుంది.

**అధిక జ్యేష్ఠ మాసం:** (మే 17 నుంచి జూన్ 15 )దేశ సంచారం, శారీరక, మానసిక నలత, ఏర్పడుతుంది. ధనాదాయం బాగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. అధికారులు అనాదరణకు, ఆగ్రహానికి గురి అవుతారు. విద్యా రంగంలో రాణింపు ఉంటుంది.

**నిజ జ్యేష్ఠ మాసము:** (జూన్ 16 నుంచి జూలై 14) స్థిర చిత్తత ఉండదు. సంతానానికి, తల్లిదండ్రులకు గడ్డు రోజులు, సుఖ శాంతుల లోపంతో పాటు శారీరక మానసిక శ్రమకు గురి అవుతారు. సుఖశాంతులు లభిస్తాయి. శక్తి సామర్థ్యాలు బాగా ప్రదర్శిస్తారు. తల్లి దండ్రులకు అత్యధికంగా ఖర్చులు ఉండవచ్చు.

**ఆషాఢమాసం:** (జూలై 15 నుంచి ఆగస్టు 12) బాధలన్ని తొలగిపోయి వృత్తి వ్యాపారాలలో మేలైన ఫలితం లభిస్తుంది. సుఖ శాంతుల లోపంతో పాటు శారీరక మానసిక శ్రమకు గురి అపుతారు. తెలివి బాగా పని చేసినా, ధన సంపాదన విషయంలో అంత మంచి ఫలితాలుండవు.

**శ్రావణ మాసం:** (ఆగస్టు13 నుంచి సెప్టెంబర్ 11) గొడవలు ఎక్కువగా ఉంటాయి. జీర్ణకోశ వ్యాధులు విభిన్నమార్గాలలో బాధలు ఉంటాయి. ఋణ భాదలు ఉంటాయి. కళత్రానికి అనారోగ్య బాధ ఉంటుంది. శుభ ఫలితాలను ఇస్తారు. ఉద్యోగాభివృద్ధి కలుగుతుంది.

**భాద్రపద మాసం:** (సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 10)అనవసరపు గొడవలు, సంతానానికి చేటు, మృత వార్తా శ్రవణం ఉంటుంది. శస్త్ర చికిత్సకు గురి కావచ్చు. ఋణం ఉంటుంది. కళత్రానికి అనారోగ్య బాధ ఉంటుంది. స్త్రీ మూలకంగా గొడవలు ఉంటాయి. సంతాన మూలక ఆనందం ఉంటుంది.

**ఆశ్వీయుజ మాసం:** (అక్టోబర్ 11 నుంచి నవంబర్ 9) ఖర్చులు ఎక్కువ కావడం, అధికారులతో గొడవలు పడడం, బంధుమిత్రులకు దూరం అవుతారు. వాయు సంబంధమైన రోగాల వలన బాధలుంటాయి.

**కార్తీక మాసం:** (నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8) విద్యారంగంలో మంచి రాణింపు ఉంటుంది. ప్రయత్నలోపం లేకున్నా ఫలిత లోపం ఉంటుంది. పితృదేవతల, అనుగ్రహం బాగా కలసి వస్తుంది. వారి ఆశీర్వచనంతో అన్ని పనులు చక్కగా సాగుతాయి. వివాహం, సంతానం ప్రాప్తి కలుగుతుంది. అలాగే ఘోరమైన ఆపదలను కూడా కలిగిస్తాడు.

**మార్గశిర మాసం:** (డిసెంబర్ 9 నుంచి జనవరి 7 2027) ఖరీదైన వస్తు వాహనాలు కొంటారు. అనేక రంగాల నుండి ధనాదాయం ఉంటుంది. ప్రయత్నం లోపం లేకున్నా ఫలితలోపం ఉంటుంది. దూర ప్రయాణం ఉంటుంది. ఉన్నత పదవులను, సంఘంలో గౌరవాన్ని అందిస్తాడు. ఎన్నో కష్టాలను ఎదుర్కొనవలసి ఉంటుంది.


**పుష్య మాసం:** (జనవరి 8 2027 నుంచి ఫిబ్రవరి 6 2027)అనారోగ్యం, ఊహించని రీతిలో కష్ట, నష్టంలు ఉంటాయి. దూర సంచారం, ఖర్చులు ధనాదాయం ఉంటుంది. అనుకున్నవి సాధిస్తారు. దూర ప్రయాణాలు లాభసాటిగా ఉంటాయి. లాభకరమైన దూర ప్రయాణాలు చేస్తారు. కీర్తి ప్రతిష్ఠలకు కొదవ ఉండదు.

**మాఘ మాసం:** (ఫిబ్రవరి 7 2027 నుంచి మార్చి 8 2027) కోపం, అనవసరంగా గొడవలు ఉంటాయి. కంటి సమస్యలు తీవ్రంగా బాధిస్తాయి. ఖర్చులు అధికంగా ఉంటాయి. సమయానికి సరియైన తిండి దొరకదు. నరాలకు సంబంధించిన వ్యాధుల వలన బాధ ఉంటుంది. అత్యధికంగా, ఖర్చులు ఉండవచ్చు. ఆరోగ్యంను భంగపరచవచ్చు.

**ఫాల్గుణ మాసము:** (మార్చి 9 2027 నుంచి ఏప్రిల్ 6 2027) విలువైన వస్తువులను పోగొట్టుకొంటారు. కళత్రంతో గొడవలు ఉండవచ్చు. గాయాలు తగులవచ్చు. మంచి ఉద్యోగ అవకాశాలను, పదోన్నతిని కలుగుతుంది. సంతాన మూలక ఆనందం ఉంటుంది. విలాసమైన సుఖానుభవ జీవితం లభిస్తుంది.

## మీనరాశి

**పూర్వాభాద్ర 4 పాదము (ది)**
**ఉత్తరాభాద్ర 1, 2, 3, 4 పాదములు (దు, శ్యం, ఝా. థా)**
**రేవతి 1,2,3,4 పాదములు (దే, దో, చా, చి)**



**చైత్ర :** (మార్చి 19 నుంచి ఏప్రిల్ 17 ) ఈ మాసం నందు కొంత అనుకూలత కొంత ప్రతికూలత ఉంటుంది. అన్ని బాగున్నను కొంత మానసిక అశాంతికి గురి కావలసి ఉంటుంది. అనుకున్న విషయాలు జరుగుటకు చాలా దగ్గర ఆస్కారం ఉంటుంది.

**వైశాఖ :** (ఏప్రిల్ 18 నుంచి మే 16)వస్తువులను పోగొట్టుకోవడం, కళత్రంతో గొడవలు ఉండవచ్చు. చిన్న చిన్న విషయాలకు కూడా కోప పడవలసి వస్తుంది. ఖర్చు ఎక్కువగా ఉంటుంది. చురుకుగా సాగదు. వ్యాపార నష్టంతో పాటు అప్పుల బాధ ఉంటుంది. మానసిక శాంతి కొరవడుతుంది.

**అధిక జ్యేష్ఠ మాసం:** (మే 17 నుంచి జూన్ 15 )కీలక వ్యవహారములకు సంబంధించి ప్రయోజనకరమైన ఫలితాలు ఉంటాయి. చిన్న చిన్న విషయాలకు కూడా కోపపడవలసి వస్తుంది. ఖర్చు ఎక్కువగా ఉంటుంది. శారీరక రుగ్మతతో పాటు ఇతరుల వలన బాధలు ఉంటాయి. వివాహం, సంతానం ఇస్తాడు. అలాగే ఘోరమైన ఆపదలను కూడ కలిగిస్తాడు.

**నిజ జ్యేష్ఠ మాసము:** (జూన్ 16 నుంచి జూలై 14) దేశ సంచారం, సంతానానికి నలత, ఏర్పడుతుంది. ధనాదాయం బాగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. వృథా ఖర్చులు ఉంటాయి. చెడు వ్యసనాలకు లోను అవుతారు. విద్యారంగంలోరాణింపు ఉంటుంది.

**ఆషాఢమాసం:** (జూలై 15 నుంచి ఆగస్టు 12)స్థిరచిత్తత ఉండదు. సంతానానికి, తల్లిదండ్రులకు గడ్డు రోజులు, ధనాదాయం బాగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. వివాహం, సంతానం ఇస్తాడు. అలాగే ఘోరమైన ఆపదలను కూడా కలిగిస్తాడు. ఈ కాలం అంతమంచిది కాదు.

**శ్రావణ మాసం:** (ఆగస్టు13 నుంచి సెప్టెంబర్ 11)బాధలన్నీ తొలగిపోయి వృత్తి వ్యాపారాలలో మేలైన ఫలితం లభిస్తుంది. సుఖ శాంతుల లోపంతో పాటు శారీరక మానసిక శ్రమకు గురి అవుతారు. తెలివి బాగా పని చేసినా, ధనసంపాదన విషయంలో అంత మంచి ఫలితాలుండవు.

**భాద్రపద మాసం:** (సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 10)ఎక్కువ గొడవలు ఉంటాయి. జీర్ణకోశ వ్యాధులు విభిన్నమార్గాలలో బాధలు ఉంటాయి. సుఖశాంతుల లోపంతో పాటు శారీరక మానసిక శ్రమకు గురి అవుతారు. ఉద్యోగాభి వృద్ధి ఉంటుంది. ధైర్య సాహసాలు ప్రదర్శిస్తారు. ఇంట బయట మానసిక అశాంతి వుంటుంది.

**ఆశ్వీయుజ మాసం:** (అక్టోబర్ 11 నుంచి నవంబర్ 9)అనవసరపు గొడవలు, ఋణం ఉంటుంది. కళత్రానికి అనారోగ్య బాధ ఉంటుంది. స్త్రీ మూలకంగా గొడవలు ఉంటాయి. బంధు వర్గం నుండి ద్వేషం ఉంటుంది. ప్రతి చిన్న విషయం భూతం లాగా భయపెడుతుంది. వివాహం, సంతానం ఇస్తాడు.

**కార్తీక మాసం:** (నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8)ఖర్చులు ఎక్కువ కావడం, అధికారులతో గొడవలు పడడం, బంధు మిత్రులకు దూరం, తండ్రికి అంత మంచి సమయం కాదు. ఇంట బయట మానసిక అశాంతి వుంటుంది. వ్యాధులు తీవ్రత తగ్గు ముఖం పడుతుంది. వృథా వ్యయం ఉంటుంది. ఆరోగ్యం బాగా క్షీణిస్తుంది.

**మార్గశిర మాసం:** (డిసెంబర్ 9 నుంచి జనవరి 7 2027) విద్యా రంగంలో మంచి రాణింపు ఉంటుంది. ఆధ్యాత్మిక విషయాలలో పాల్గొంటారు. తండ్రికి అంత మంచి సమయం కాదు. కొన్ని శుభ కార్యాలు జరగడం భోజన ప్రాప్తి ఉంటుంది. పితృతదేవతల, అనుగ్రహం బాగా కలసి వస్తుంది. వారి ఆశీర్వచనంతో అన్ని పనులు చక్కగా సాగుతాయి.

**పుష్య మాసం:** (జనవరి 8 2027 నుంచి ఫిబ్రవరి 6 2027)ఖరీదైన వస్తు వాహనాలు కొంటారు. అనేక రంగాల నుండి ధనాదాయం ప్రయత్న లోపం లేకున్నా ఫలిత లోపం ఉంటుంది. దొంగతనం జరగవచ్చు. దూర ప్రయాణం ఉంటుంది. నివాస స్థలానికి దూరంగా సంచరించ వలసి వస్తుంది. ఎన్నో కష్టాలను ఎదుర్కొనవలసి ఉంటుంది.

**మాఘ మాసం:** (ఫిబ్రవరి 7 2027 నుంచి మార్చి 8 2027) అనారోగ్యం, ఊహించని రీతి కష్ట నష్టాలు, దూర సంచారం, ఖర్చులు, ధనాదాయం ఉంటుంది. అనుకొన్నవి సాధిస్తారు. దూర ప్రయాణాలు లాభసాటిగా ఉంటాయి. స్థిరాస్తులు సమకూరతాయి. భార్యా మూలక సహాయ సహకారాలు అంది వస్తాయి.

**ఫాల్గుణ మాసము:** (మార్చి 9 2027 నుంచి ఏప్రిల్ 6 2027) కోపం, అనవసరంగా గొడవలు ఉంటాయి. కంటిజబ్బులు, పైత్య ప్రకోపం, రక్త దోషం.నరాలకు సంబంధించిన వ్యాధుల వలన బాధ ఉంటుంది. కృషిలో లోపం లేక పోయినా నష్ట పరంపరలు ఉంటాయి. ఇంట బయట మానసిక అశాంతి ఉంటుంది.



రాం మనోహర్ శర్మ బండపెల్లి,
ఆధ్యాత్మిక పండితుడు
ఫోన్ నంబర్:
81061 94150

లవ్లీ చిత్రం



## బూతుల పాటలో ఏముందంటే..




'సర్కే చునారే తేరీ సర్కే' పాట పుణ్యమా అని కేడీ: ది డెవిల్ మూవీ మీద చర్చ మొదలైంది. అగ్ర దర్శకుడు రాజమౌళి పుణ్యమా అని ఫిలిం మేకింగ్ లో పూర్తి మార్పులు వచ్చాయి. బాహుబలితో భారీ ప్రాజెక్టు మూవీ ఏదైనా పాన్ ఇండియాలో విడుదల చేసేలా ప్లాన్ చేసేలా చేశారు. గతంలో అలా ఆలోచించే సాహసం చేసే నిర్మాతలు వేళ్ల మీద లెక్కించే వారే ఉండేవారు. ఎప్పుడైతే.. రాజమౌళి మూవీ ప్లానింగ్ చూసిన తర్వాత సినీ నిర్మాతల ఆలోచన తీరు పూర్తి మారింది. ఆ వరసలోకే వస్తుంది కేడీ: ది డెవిల్. ఈ కన్నడ మూవీని తెలుగు, తమిళ, హిందీ, మలయాళంలో విడుదల చేసేలా ప్లాన్ చేశారు. ఇందుకు తగ్గట్లే భారీ తారాగణాన్ని ఎంపిక చేశారు. 1970ల నాటి బెంగళూరు అండర్ వరల్డ్ బ్యాక్ డ్రాప్ లో సాగే ఈ మూవీలో ధ్రువ సర్జా హీరోగా నటిస్తున్నారు. కాళీగా పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ పాత్రను పోషిస్తున్నాడు. ఈ మూవీలో సంజయ్ దత్, శిల్పా శెట్టి, నోరా ఫతేహిలతో పాటు కన్నడ సీనియర్ హీరోలు రవిచంద్రన్, రమేష్ అరవింద్ లాంటి వారు మాత్రమే కాదు.. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ కూడా ఒక ముఖ్యపాత్రలో కనిపిస్తారన్న ప్రచారం సాగుతోంది. ఈ సినిమాకు దర్శకుడిగా మాస్ మూవీస్ కు కేరాఫ్ అడ్రస్ అయిన ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీకి హీరోయిన్ గా రీష్మా నానయ్య నటిస్తున్నారు. ఈ సినిమా కోసం హీరో ధ్రువ సర్జా ఎంతో కష్టపడ్డారు. మామూలుగానే ఆయన ఒక సినిమా చేయటానికి చాలా టైం తీసుకుంటారు. కేడీ సినిమా కోసం ఆయన తన లుక్ మొత్తాన్ని మార్చుకోవటానికి.. పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ గా కనిపించేందుకు వీలుగా బాడీని మార్చుకోవటం గమనార్హం. ఈ సినిమాలో ఒక క్లబ్ సాంగ్ లోనే వస్తుంది సర్కే చునారే తేరీ సర్కే సాంగ్. ఈ పాట అంతలా వివాదం కావటానికి కారణం హిందీలో రాసిన లిరిక్స్ గా చెప్పాలి. డబుల్ మీనింగ్ వచ్చేలా ఉన్న ఈ సాంగ్ అర్థం పరమ భయానకంగా ఉండటంతో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ పాటను బ్యాన్ చేసిన నేపథ్యంలో ఈ పాటను పూర్తిగా వివరించి చెప్పలేని పరిస్థితి. కాకుంటే.. ఈ పాట అంతలా వివాదాస్పదం కావటానికి ప్రధాన కారణం.. పాట చివర్లో ముందు చెప్పిందంతా ఒక లిక్కర్ బాటిల్ అన్నట్లు చెప్పినప్పటికి.. అసలు విషయం ఏమిటో అందరికి అర్థమయ్యేలా ఉంటుంది. సర్కే చునారే అంటే చీర కొంగు జారుతోందన్న అర్థంతో సాగే ఈ పాటలో నోరా ఫతేహి తన చీర కొంగును జారవిడుస్తూ తడ్యాన్స్ చేస్తూ ఉంటుంది. ఈ పాటలో తీవ్ర అభ్యంతరానికి కారణమైన ద్వంద్వార్థ పదాల విషయానికి వస్తే. పహలే ఉఠాలే అంటే ముందు పైకి లేపు.. అందర్ వో డాలే.. లోపలికి అది వేయి అన్నది అర్థం..

## సారీ చెప్పిన మంగ్లీ



'సర్కే చునారే తేరీ సర్కే' పాట వివాదంపై ప్రముఖ గాయని మంగ్లీ స్పందించారు. తాను పాడిన ఈ పాట వివాదాస్పదం కావడంతో ఆమె క్షమాపణలు చెప్పారు. కన్నడ సినిమా 'కేడీ: ది డెవిల్' చిత్రంలోని ఈ పాటకు సంబంధించిన సాంగ్ లిరికల్ వీడియోను విడుదల చేశారు. హిందీ పాటపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అసభ్యకర పదాలు ఉండటంపై అందరినుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ పాటను మంగ్లీ పాడారు. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, ప్రజల మనోభావాలను గౌరవిస్తూ అన్ని ప్లాట్‌ఫామ్స్ నుంచి ఈ పాటను తొలగించినట్లు తెలిపారు. ఇది అనుకోకుండా జరిగిన పొరపాటు అని, అయినప్పటికీ క్షమాపణలు కోరుతున్నానని సామాజిక మాధ్యమ వేదికగా పోస్టు పెట్టారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయాలనే ఉద్దేశం తమకు లేదని తెలిపారు. లిరిక్స్‌లో మార్పులు చేశామని, ఈ పాట త్వరలో విడుదలవుతుందని వెల్లడించారు. మరోసారి ఇలాంటి పొరపాటు జరగదని పేర్కొన్నారు.

## ధురంధర్ 2 తెలుగు ప్రీమియర్ షోలు రద్దు



రణవీర్ సింగ్ హీరోగా నటించిన భారీ అంచనాల చిత్రం 'ధురంధర్: ది రివెంజ్' తెలుగు ప్రేక్షకులకు ఊహించని షాక్ ఇచ్చింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా పెయిడ్ ప్రీమియర్ షోలు చివరి నిమిషంలో రద్దు కావడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. బుధవారం సాయంత్రం ప్రదర్శించాల్సిన తెలుగు వెర్షన్ షోలను పలు థియేటర్లు రద్దు చేసి, టికెట్లు బుక్ చేసుకున్న వారికి డబ్బులు వాపసు చేస్తున్నాయి. గతేడాది విడుదలైన 'ధురంధర్' చిత్రం బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా రికార్డు సృష్టించింది. దీనికి కొనసాగింపుగా వస్తున్న 'ధురంధర్ 2'పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తొలి భాగాన్ని కేవలం హిందీలో రిలీజ్ చేయగా, ఈ సీక్వెల్‌ను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల చేస్తున్నారు. రేపు ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా కోసం, ఒకరోజు ముందుగా ఇవాళ పెయిడ్ ప్రీమియర్లు ప్లాన్ చేశారు. అయితే, చివరి నిమిషంలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. కంటెంట్ డెలివరీలో ఆలస్యం కారణంగా తెలుగు, తమిళ వెర్షన్ల ప్రీమియర్ షోలను రద్దు చేస్తున్నట్లు తెలిసింది. దీంతో ఇప్పటికే ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకున్న ప్రేక్షకులకు థియేటర్ల యాజమాన్యాలు షోలు రద్దయినట్లు మెసేజ్‌లు పంపించి, టికెట్ డబ్బులను రిఫండ్ చేస్తున్నాయి. సోషల్ మీడియాలో చాలామంది తమకు రిఫండ్ మెసేజ్‌లు వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారు. అయితే, హిందీ వెర్షన్ ప్రీమియర్లు మాత్రం యథాతథంగా ప్రదర్శితమవుతున్నాయి.



## ఆ విషయం నాకు తెలీదు

బాలీవుడ్ నటి, డ్యాన్సర్ నోరా ఫతేహి... 'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాటపై చెలరేగిన వివాదంపై ఎట్టకేలకు స్పందించారు. ఈ పాట హిందీ వెర్షన్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని, దాని నుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్లు ఓ వీడియో సందేశం ద్వారా స్పష్టం చేశారు. ఈ పాటను తన అనుమతి లేకుండానే హిందీలో డబ్ చేసి విడుదల చేశారని ఆమె ఆరోపించారు. ఈ పాటను తాను మూడేళ్ల క్రితం కన్నడలో షూట్ చేశానని, దానిని తర్వాత ఎలా మారుస్తారో తనకు తెలియదని నోరా తెలిపారు. "ఇది ఒక పెద్ద సినిమా కావడం, సంజయ్ దత్ లాంటి స్టార్ ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌కు ఒప్పుకున్నాను. వాస్తవానికి ఇది 'నాయక్ నహీ ఖల్నాయక్ హూ మెయిన్' పాటకు రీమేక్ అనుకున్నాను" అని ఆమె వివరించారు. కన్నడలో సాహిత్యం తనకు అర్థం కాకపోవడంతో వారు చెప్పిందే నమ్మానని, అందులో అసభ్యత ఏమీ అనిపించలేదని అన్నారు. అయితే, హిందీలో డబ్ చేసి విడుదల చేయడానికి తన నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదని, ఈ విషయం తన దృష్టికే రాలేదని ఆమె ఆరోపించారు. పాట లాంచ్ ఈవెంట్‌లో కూడా తనకు ఇబ్బందికరమైన అనుభవాలు ఎదురయ్యాయని నోరా వెల్లడించారు. లిరికల్ వీడియోలో బాగాలేని ఫొటోలు, తనతో పాటు సంజయ్ దత్‌కు సంబంధించిన ఏఐ ఫొటోను వాడటం చూసి చాలా చిరాకు పడ్డానని, అయినా నిగ్రహం పాటించానని చెప్పారు.




## ధురంధర్2తో కొత్త సినీ శకం: ఆర్జీవీ

వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో రాబోతున్న 'ధురంధర్ 2' చిత్రంపై ఆయన తన తొలి రివ్యూను ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. ఈ సినిమా ఒక కొత్త సినీ శకానికి నాంది పలుకుతుందని, దీని దెబ్బకు ఇప్పటివరకు వచ్చిన గొప్ప చిత్రాలన్నీ టీవీ సీరియళ్లలా కనిపిస్తాయని జోస్యం చెప్పారు. "నిన్న రాత్రి ధురంధర్ 2 చూశాక చెబుతున్నా.. వసూళ్లు, ప్రేక్షకుల స్పందన, సామాజిక ప్రభావం, సినిమా వ్యాకరణం.. ఇలా ఏ రకంగా చూసినా ఇది 'షోలే' చిత్రానికి 100 రెట్లు గొప్పగా ఉంటుంది. 'మొఘల్-ఎ-ఆజం' నుంచి ఇప్పటివరకు వచ్చిన గొప్ప సినిమాలన్నీ ఈ చిత్రం ముందు టీవీ సీరియళ్లలా కనిపిస్తాయి" అని వర్మ తన పోస్టులో పేర్కొన్నారు. ఇది పాత సినిమా ప్రపంచాన్ని పూర్తిగా అంతం చేసి, ఒక కొత్త సినీ శకాన్ని ప్రారంభిస్తుందని ఆయన అన్నారు. "ఇకపై డైరెక్టర్ అనే పదానికి అర్థం ఆదిత్య ధర్ పేరుతో మొదలవుతుంది. స్టీవెన్ స్పీల్‌బర్గ్, క్రిస్టోఫర్ నోలన్ లాంటి వారు కూడా తమ పనులన్నీ పక్కనపెట్టి ఫస్ట్ డే ఫస్ట్ షో ఈ సినిమా చూడటం మంచిది" అంటూ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు.

## హీరోలు భయపడుతున్నారు



బాలీవుడ్ 'ఫైర్ బ్రాండ్' తాప్సీ పన్ను తాజాగా ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో మరోసారి ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా అగ్ర హీరోల అభద్రతా భావం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. తాప్సీ తన తాజా ఇంటర్వ్యూలో హీరోల ఆలోచనా విధానాన్ని ఎండగట్టింది. కథానాయికలకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్లో నటించడానికి చాలా మంది స్టార్ హీరోలు సిద్ధంగా లేరని ఆమె విమర్శించింది. ఈ సందర్భంగా తనకు ఎదురైన ఒక చేదు అనుభవాన్ని తాప్సీ పంచుకుంది. "ఒక సినిమాలో నేను డబుల్ రోల్ చేస్తున్నప్పుడు, సదరు హీరో ఆ ప్రాజెక్ట్‌ను రిజెక్ట్ చేశాడు. దానికి ఆయన చెప్పిన కారణం ఏంటంటే.. సినిమాలో హీరోయిన్ పాత్రకు ఎక్కువ నిడివి, ప్రాధాన్యత ఉంటే చివరకు ప్రేక్షకుల సానుభూతి, ప్రశంసలు ఆమెకే దక్కుతాయని ఆయన భయపడ్డాడు. అంతకుముందే ఆ హీరోతో తాను కలిసి పనిచేసినప్పటికీ... కేవలం తన పాత్రకు ప్రాధాన్యత ఎక్కువగా ఉందనే అభద్రతా భావంతో ఆయన వెనక్కి తగ్గడం నన్ను ఆశ్చర్యపరిచింది" అని తాప్సీ వెల్లడించింది. కేవలం సీనియర్ హీరోలే కాదు, ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్న యువ హీరోలు కూడా హీరో పాత్ర నిడివి తక్కువగా ఉంటే అటువంటి సినిమాలకు దూరంగా ఉంటున్నారని ఆమె విమర్శించింది. హీరోయిన్ డామినేట్ చేస్తుందనే భయంతో



# ముగింపు మన చేతుల్లో ఉండదు

క్రీడల్లో ఎపుడు ఏం జరుగుతుందో చెప్పలేమని, కేవలం ఒకే ఒక్క గాయంతో ఏకంగా కెరీర్‌నే ముగించాల్సి వస్తుందని భారత స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు తెలిపింది. గురుగ్రామ్‌లోని ఒక పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సింధూ క్రీడలు, చదువుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులు కేవలం క్రీడలమీదే కాకుండా, చదువుపైనా దృష్టిపెట్టాలని సూచించారు. ఒక్క గాయం కెరీర్‌నే ముగించే పరిస్థితికి తీసుకొస్తుందని వ్యాఖ్యానించారు. 'నేను కొన్నేళ్లుగా ఆడుతూనే ఉన్నా. అయితే, ఏదొక సమయంలో రిటైర్‌మెంట్ అవ్వాల్సిందే కదా.. ఇది ఎవరూ కాదనలేని వాస్తవం. మనం 45 లేదా 50 ఏళ్లు వచ్చాక క్రీడలు ఆడటం కష్టం. కానీ, చదువు మాత్రం మన జీవితాంతం తోడు ఉంటుంది. ప్రతి ఒక్కరూ బంగారు స్పూన్‌తో జన్మించలేరు. ఎందులోనైనా సరే కష్టపడాల్సిందే. అది చదువైనా.. క్రీడలైనా సరే అకుంఠిత దీక్షతో శ్రమించాలి. రెండింటికీ సమప్రాధాన్యం ఇవ్వాలి. నేను ఎంబీఏ పూర్తి చేశా. అయితే, ఓ వైపు క్రీడలో ఉంటూ చదువు కొనసాగించడం తేలికైన విషయం కాదని తెలుసు. ఉదయాన్నే ప్రాక్టీస్‌కు వెళ్లడం.. వచ్చాక చదువుకోవడం.. మళ్లీ సాయంత్రం సాధనకు వెళ్లడం కష్టమే. ఇక్కడే మనం ఒకటి గుర్తు పెట్టుకోవాలి. జీవితాంతం క్రీడల్లో కొనసాగలేం.. చదువు ఉంటే మాత్రం నిబ్బరంగా ఉండొచ్చు. క్రీడలు ముఖ్యమే కానీ, చదువును పూర్తిగా పక్కన పెట్టేసి ప్రయత్నించకూడదు. పైగా, క్రీడల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. నిరంతరం రిస్క్‌తో కూడుకున్నదే. ఆటలను కెరీర్‌గా ఎంచుకున్నప్పటికీ చదువును నిర్లక్ష్యం చేయొద్దు. ఆడేటప్పుడు ఒక్క పెద్ద గాయమైతే.. కోలుకుని రావడం కష్టం. ఒక్కోసారి కెరీర్ ముగిసే అవకాశమూ లేకపోలేదు. ప్రమాదాలు చెప్పి రావు కదా. నేను 2016 ఒలింపిక్స్‌కు ముందు తీవ్రంగా గాయపడ్డా. కొన్నిరోజులపాటు నొప్పితోనే ఆడా. వైద్యుల వద్దకు వెళ్తే వారు ఏం చెబుతారనే భయం వెంటాడేది.

# సన్‌రైజర్స్ సారథి ఇషాన్

## వైస్ కెప్టెన్‌గా అభిషేక్ శర్మ

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ కీలక ప్రకటన చేసింది. రెగ్యులర్ కెప్టెన్, ఆస్ట్రేలియా దిగ్గజం పాట్ కమిన్స్ గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో తొలి కొన్ని మ్యాచ్‌లకు వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ జట్టుకు నాయకత్వం వహిస్తాడని ఫ్రాంచైజీ ప్రకటించింది. యువ సంచలనం అభిషేక్ శర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. "గాయం నుంచి కోలుకుంటున్నందున పాట్ కమిన్స్ కొన్ని మ్యాచ్‌లకు దూరమవుతాడు. అతను తిరిగి వచ్చే వరకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా, అభిషేక్ శర్మ వైస్ కెప్టెన్‌గా ఉంటారు" అని సన్‌రైజర్స్ తమ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేసింది. గతేడాది డిసెంబర్ లో వెస్టిండీస్ పర్యటన తర్వాత వెన్ను గాయంతో బాధపడుతున్న కమిన్స్, అప్పటి నుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఈ గాయం కారణంగానే అతను యాషెస్ సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లు, 2026 టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 సీజన్ మలి దశలో అతను జట్టుతో చేరే అవకాశం ఉంది.




# ధోనీ జెర్సీ నం.8?

## ఫేస్‌బుక్ పోస్ట్‌తో ఫ్యాన్స్ షాక్




టీమిండియా మాజీ కెప్టెన్, 'కెప్టెన్ కూల్' మహేంద్ర సింగ్ ధోనీ చేసిన ఒక ఫేస్‌బుక్ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో పెను తుపాను సృష్టిస్తోంది. రెండు దశాబ్దాలుగా తనతో పాటే ప్రయాణిస్తున్న ఐకానిక్ నంబర్ 7 జెర్సీని వదిలేస్తున్నట్లు ఆయన పరోక్షంగా సూచించడం అభిమానులను షాక్‌కు గురిచేసింది. ధోనీ తన అధికారిక ఫేస్‌బుక్ ఖాతాలో పెట్టిన పోస్ట్ ఈ ఊహాగానాలకు తెరలేపింది. 'కొన్ని నంబర్లు మనతోనే ఉండిపోతాయి. 7 ఎప్పుడూ నాకో ప్రత్యేక నంబర్. కానీ, ఈరోజు నేను 8కి మారుతున్నాను. ఎందుకో మీకు త్వరలోనే తెలుస్తుంది' అని ధోనీ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఇది చూసిన అభిమానులు ఒక్కసారిగా అయోమయంలో పడ్డారు. ధోనీ ఎప్పటికీ నంబర్ 7తోనే ఉండాలని కొందరు కోరుతుండగా, ఇది కేవలం ఏదో ఒక వాణిజ్య ప్రకటనలో భాగమే అయి ఉంటుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. 2004లో అంతర్జాతీయ అరంగేట్రం చేసినప్పటి నుంచి రిటైర్మెంట్ వరకు, ఆ తర్వాత ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా కూడా ధోనీ నంబర్ 7 జెర్సీతోనే బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే.

# తాగడం మానేశా: చాహల్



ఐపీఎల్ 2026 కోసం ఆల్కహాల్ తాగడమే మానేసినట్లు చాహల్ తెలిపారు. ఫిట్ నెస్ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. యుజ్వేంద్ర చాహల్ వయసు ప్రస్తుతం 35 సంవత్సరాలు. భారత జట్టులో ఇప్పటికే స్థానం కోల్పోయి, ఐపీఎల్ కు మాత్రమే పరిమితమయ్యాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా కూడా యుజ్వేంద్ర చాహల్ కు భారత జట్టులో అవకాశం రావడం లేదు. ఒకప్పుడు భారత జట్టులో ఒక వెలుగు వెలిగాడు యుజ్వేంద్ర చాహల్. భారత జట్టులో తీవ్రమైన పోటీ నెలకొన్న సందర్భంగా మళ్లీ అతనికి స్థానం లభించడం లేదు. దీంతో కేవలం ఐపీఎల్ లో మాత్రమే రాణిస్తున్నాడు యుజ్వేంద్ర చాహల్. ఇక ఇందులో కూడా తన స్థానం పదిలంగా ఉంచుకునేందుకు మద్యపానాన్ని మానేశాడు. ఆరు నెలల కిందటే ఆల్కహాల్ మానేసిన యుజ్వేంద్ర చాహల్, బౌలింగ్ మీద ఫోకస్ చేశాడు. ఐపీఎల్ 2026 లీగ్ లో అద్భుతంగా రాణించేందుకు కసరత్తులు మొదలుపెట్టాడు. ఈ విషయాన్ని స్వయంగా చాహల్ వెల్లడించారు. ఆల్కహాలతో పాటు ఆహారపు అలవాట్లు, జీవనశైలి కూడా పూర్తిగా మార్చేసినట్లు తెలిపారు. ఐపీఎల్ లో రాణించడమే కాకుండా భారత జట్టులోకి పునరాగమనం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు.

# కాంట్రాక్టులపై పునరాలోచనలో బీసీసీఐ?

**బుమ్రాకు రూ.2 కోట్ల నష్టం కాకుండా చర్యలు!**

టీమిండియా సీనియర్ ఆటగాళ్ల కోసం బీసీసీఐ ప్రకటించిన కొత్త వార్షిక కాంట్రాక్టులు చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు ఈ కాంట్రాక్టుల వల్ల ఆర్థికంగా నష్టం వాటిల్లుతుండటంతో బోర్డు ఇప్పుడు దిద్దుబాటు చర్యలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. 2025-26 సీజన్ (2025 అక్టోబర్ 1 నుంచి 2026 సెప్టెంబర్ 30 వరకు) కోసం బీసీసీఐ ఇటీవల 30 మంది ఆటగాళ్లతో సెంట్రల్ కాంట్రాక్టుల జాబితాను విడుదల చేసింది. ఇందులో భాగంగా 'ఏం' గ్రేడ్‌ను పూర్తిగా రద్దు చేసింది.

# ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నా




మిడిల్ ఈస్ట్ దేశాలలో ముదురుతున్న యుద్ధ మేఘాలు అక్కడ నివసిస్తున్న భారతీయులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో టెన్నిస్ స్టార్ సానియా మీర్జా తన కుమారుడు ఇజ్ హాన్ తో కలిసి క్షేమంగా దుబాయ్ నుండి భారత్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె పంచుకున్న అనుభవాలు అక్కడి భయానక స్థితికి అద్దం పడుతున్నాయి. దుబాయ్‌లో తాను ఎదుర్కొన్న గడ్డు పరిస్థితులను వివరిస్తూ సానియా మీర్జా కాస్త ఉద్వేగానికి లోనయింది. తమ ఇంటిపై నుండే యుద్ధ విమానాలు వెళ్లడం, అవి ఒకదానికొకటి అడ్డుకోవడం చూసినప్పుడు ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నామని ఆమె తెలిపింది. "మా ఇంటికి కేవలం 400 నుండి 500 మీటర్ల దూరంలోనే విమాన శకలాలు పడ్డాయి. ఆ శబ్దాలకు, దృశ్యాలకు ఇంట్లోనే ఉండి వణికిపోయాం" అని సానియా పేర్కొంది.

# కింగ్ వచ్చేశాడు!

**బెంగళూరులో అడుగుపెట్టిన కోహ్లి**



ఐపీఎల్ 19వ సీజన్ కోసం టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి బెంగళూరు చేరుకున్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టుతో కలిసి ప్రాక్టీస్ చేసేందుకు నగరానికి విచ్చేశాడు. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నీలో టైటిల్‌ను నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ఆర్సీబీ బరిలోకి దిగుతోంది. కోహ్లి రాకను తెలియజేస్తూ ఆర్సీబీ తమ సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వీడియోను పంచుకుంది. విమానాశ్రయం నుంచి కారులో వస్తున్న కోహ్లి విజువల్స్‌కు కేజీఎఫ్ థీమ్ మ్యూజిక్‌ను జోడించి ఈ వీడియోను రూపొందించారు. ఇందులో ట్రాఫిక్ సిగ్నల్‌పై కోహ్లి జెర్సీ నంబర్ 18 కనిపించడం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.

# పెద్ది సెట్స్‌లో తిలక్ వర్మ హల్‌చల్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, సంచలన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. గ్రామీణ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా సెట్స్‌లో తాజాగా టీమిండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సందడి చేశాడు. ఈ అనూహ్య పరిణామం చిత్ర యూనిట్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ విషయాన్ని దర్శకుడు బుచ్చిబాబు సానా స్వయంగా



తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వెల్లడించారు. రామ్ చరణ్, తిలక్ వర్మ కలుసుకున్న వీడియోను పంచుకుంటూ... "టీ20 ప్రపంచకప్ ఛాంపియన్ తిలక్ వర్మ 'పెద్ది' సెట్స్‌ను సందర్శించారు. సినిమాలోని కొన్ని క్రీడా నేపథ్య సన్నివేశాలను చూసి ఆయన చాలా ఇంప్రెస్ అయ్యారు" అని పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో పాటు సినిమాను ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మరోసారి ధ్రువీకరించారు. సెట్స్‌లో జరిగిన ఈ భేటీలో తిలక్ వర్మ సినిమాలోని కొన్ని కీలక స్పోర్ట్స్ సీక్వెన్స్ ఫుటేజ్‌ను వీక్షించినట్లు సమాచారం. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా ఆ సన్నివేశాల్లోని భావోద్వేగాలను చూసి ఆయన చాలా బాగున్నాయని ప్రశంసించినట్లు చిత్రవర్గాలు తెలిపాయి. తిలక్ వర్మ లాంటి ఒక ప్రొఫెషనల్ క్రీడాకారుడి నుంచి వచ్చిన ఈ ప్రశంస, తాము తీస్తున్న సన్నివేశాలు ఎంతో వాస్తవికంగా, ఉద్వేగభరితంగా ఉన్నాయనే నమ్మకాన్ని చిత్ర బృందంలో మరింత పెంచిందని తెలుస్తోంది. ఈ సందర్భంగా రామ్ చరణ్, తిలక్ వర్మను ప్రత్యేకంగా అభినందించి, తన ఆటోగ్రాఫ్‌తో కూడిన 'పెద్ది' సినిమా బ్యాట్‌ను బహుమతిగా అందించారు. అనంతరం తిలక్ వర్మ చిత్ర యూనిట్‌ను ఉద్దేశించి తెలుగులో మాట్లాడటం అందరినీ ఆకట్టుకుంది.





# కావ్య నాకోసారి కాల్ చెయ్యి

ఐపీఎల్ వ్యవస్థాపకుడు, వివాదాస్పద వ్యాపారవేత్త లలిత్ మోదీ... సన్‌రైజర్స్ యజమాని కావ్య మారన్‌ను ఉద్దేశిస్తూ చేసిన ఓ ట్వీట్ ఇప్పుడు సంచలనంగా మారింది. ఇంగ్లండ్‌లో జరిగే 'ది హండ్రెడ్' లీగ్‌లో సన్‌రైజర్స్ ఫ్రాంచైజీ ఓ పాకిస్థాన్ క్రికెటర్‌ను కొనుగోలు చేసిన వ్యవహారంలో ఆయన పరోక్షంగా చురకలు అంటించారు. వ్యాపార నిర్ణయాలు ఎలా తీసుకోవాలో తనకు బాగా తెలుసని, అవసరమైతే తనకు కాల్ చేయాలని సూచించడం చర్చనీయాంశమైంది. 'అభిమానులు ఇప్పటికే అసహనంతో ఉన్నప్పుడు ఒక పాకిస్థానీ ఆటగాడిపై రూ. 2.34 కోట్లు పెట్టుబడి పెట్టడమా? ఆప్టిక్స్ ఎలా మేనేజ్ చేయాలో, సామ్రాజ్యాలు ఎలా నిర్మించాలో నాకు బాగా తెలుసు. నాకు కాల్ చేయండి' అని రాసుకొచ్చారు.

ఈవార్తలు
# ప్రజావాణి
గురువారం 19-3-2026, జగిత్యాల
www.evarthalu.com
నేటి ఈవార్తలు

నేటి ఈవార్తలు **సంపాదకీయం** Editorial

# ద్రవిడ కోటలో ముక్కోణపు పోటీ

**తమిళనాడు** రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలవుతోంది. దశాబ్దాలుగా డీఎంకే, ఏఐఏడీఎంకే మధ్యే సాగిన ద్రవిడ రాజకీయం.. ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. ఒకవైపు అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూస్తున్న డీఎంకే, జాతీయ అజెండాతో బలపడాలని చూస్తున్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే, వీటన్నిటి మధ్య 'విజయ్' మంత్రంతో యువతను ఆకర్షిస్తున్న టీవీకే (తమిళగ వెట్రి కళగం).. ఈ మూడు శక్తుల మధ్య పోటీ తమిళనాడు ఓటరును ఆలోచనలో పడేస్తోంది. గతంలో తమిళనాడు ఎన్నికలంటే ఒక సుస్పష్టమైన తీర్పు ఉండేది. జయలలిత, కరుణానిధి వంటి దిగ్గజాల కాలంలో ఓటరు నాడి స్పష్టంగా ఒక పార్టీ వైపే మొగ్గేది. కానీ నేడు పరిస్థితి భిన్నం. అధికార పక్షంపై ఉండే సహజ వ్యతిరేకతను డీఎంకే ఎదుర్కోవాల్సి వస్తుండగా, ప్రధాన ప్రతిపక్షం ఏఐఏడీఎంకే అంతర్గత సమస్యలతో సతమతమవుతోంది. ఇదే సమయంలో అన్నామలై నాయకత్వంలో ఎన్డీయే దూకుడు పెంచడం, సినీ గ్లామర్‌తో విజయ్ రాజకీయాల్లోకి రావడం సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. ముఖ్యంగా విజయ్ ఎంట్రీ ఎవరి ఓట్లను చీలుస్తుందన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. యువతలో ఆయనకున్న క్రేజ్, ద్రవిడ సిద్ధాంతాలకు తనదైన శైలిలో ఇస్తున్న వివరణ పాత తరం ఓటు బ్యాంక్‌ను కదిలించేలా ఉంది. మరోవైపు, ఆధ్యాత్మికతతో కూడిన రాజకీయాలను తెరపైకి తెస్తూ ఎన్డీయే ఓ వర్గం ఓటర్లను ఆకట్టుకుంటోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ పార్టీకి కూడా సంపూర్ణ మెజార్టీ వస్తుందని బేరీజు వేయడం కష్టంగా మారింది. ప్రాంతీయ వాదం, జాతీయ వాదం, సినీ గ్లామర్ మధ్య నలుగుతున్న తమిళనాడు ఓటరు.. ఈసారి ఎవరికీ అందని విధంగా 'హంగ్' దిశగా తీర్పునిస్తాడా? లేక ఏదైనా ఒక శక్తికి పట్టం కడతాడా? అన్నది వేచి చూడాలి. ఏదిఏమైనా, రాబోయే ఎన్నికలు తమిళనాడు రాజకీయ భవిష్యత్తును మాత్రమే కాదు, ద్రవిడ రాజకీయాల అస్తిత్వాన్ని కూడా నిర్ణయించబోతున్నాయి.

# నోటితో కాదు..
## చేతులతో చూపించాలి!

ప్రజాస్వామ్యంలో ఎన్నికల యుద్ధం వేరు, అధికారం చేపట్టాక నిర్వహించే బాధ్యత వేరు. ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించడానికి, ప్రత్యర్థులను నిలువరించడానికి రాజకీయ నాయకులు పదునైన విమర్శలు చేయడం సహజం. అయితే, అధికారం దక్కిన తర్వాత ఆ భాషలో మార్పు రావాలి. ముఖ్యమంత్రి పదవి అనేది ఒక వ్యక్తికి సంబంధించింది కాదు, అది రాష్ట్ర గౌరవానికి చిహ్నం. దురదృష్టవశాత్తూ, తెలంగాణ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిలో ఆ హుందాతనం లోపిస్తోంది.



**రేవంత్** రెడ్డి మొదటి నుంచీ దూకుడున్న నాయకుడే. అదే ఆయనను ముఖ్యమంత్రి పీఠం వరకు తీసుకెళ్లింది. కానీ, ఆ కుర్చీలో కూర్చున్న తర్వాత కూడా అదే పాత శైలిని కొనసాగించడం సరికాదు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, వాడుతున్న భాష అనేక సందర్భాల్లో మర్యాద పూర్వక గీతలను దాటుతున్నాయి. విమర్శలు విధానాల మీద ఉండాలి కానీ, వ్యక్తుల మీద విషం చిమ్మేలా ఉండకూడదు. ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తిచూపడం ప్రతిపక్షాల బాధ్యత అయితే, వాటిని హుందాగా ఎదుర్కోవడం అధికార పక్షం విధి. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి సభల్లో, సమావేశాల్లో మాట్లాడేటప్పుడు తన హోదాను గుర్తుంచుకోవాలి. ప్రత్యర్థులపై విమర్శలు చేసే క్రమంలో వాడుతున్న పదజాలం సమాజానికి, ముఖ్యంగా యువతకు ఎలాంటి సందేశాన్ని ఇస్తుందో ఆలోచించుకోవాలి. 'నోటి దురుసు' అనేది తాత్కాలికంగా చప్పట్లు కొట్టించవచ్చు కానీ, దీర్ఘకాలంలో అది వ్యక్తిత్వానికే కాకుండా ప్రభుత్వ ప్రతిష్టకు కూడా భంగం కలిగిస్తుంది. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా, ఇంకా పాత ప్రభుత్వం చేసిన తప్పులనే పదే పదే ఏకరువు పెట్టడం వల్ల ప్రజల్లో అసహనం పెరిగే ప్రమాదం ఉంది. కేసీఆర్ మీద కోపాన్ని ప్రతి విమర్శలో చూపించడం కంటే, ఆయన కంటే మెరుగైన పాలన అందిస్తున్నామని చేతల్లో చూపించాలి. రాజకీయ ప్రత్యర్థులను గౌరవించడం వల్ల నాయకుడి స్థాయి పెరుగుతుందే తప్ప తగ్గదు. అధికారం శాశ్వతం కాదు, కానీ ఆ పదవిలో ఉన్నప్పుడు సంపాదించుకున్న పేరు, గౌరవం మాత్రమే చరిత్రలో నిలిచిపోతాయి. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన శైలిని మార్చుకోవాలి. విమర్శల్లో పదును ఉండాలి కానీ, అందులో వ్యక్తిగత దూషణలు ఉండకూడదు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నప్పుడు మాటల్లో సంయమనం, చేతల్లో పరిణతి ప్రదర్శించినప్పుడే నిజమైన ప్రజా నాయకుడిగా గుర్తింపు లభిస్తుంది. రేవంత్ తన 'నోటి దురుసు'ను తగ్గించుకుని, పరిపాలనలో పనితీరు చూపిస్తే మంచిది.

**- నర్సయ్య పూసలపాటి, రాజకీయ విశ్లేషకుడు**



# ప్రవాసుల భద్రతకు భరోసా

ప్రపంచంలో ఎక్కడ ఏ మూల ఉన్నా, భారతీయుడికి కష్టం వస్తే అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందనే నమ్మకం గత దశాబ్ద కాలంలో బలపడింది. "దేశం దాటితే మన బాధ్యత కాదు" అనే ధోరణిని పక్కనపెట్టి, విదేశాల్లో ఉన్న ప్రతి భారతీయుడిని కంటికి రెప్పలా కాపాడుకోవడం మోదీ సర్కారు విదేశాంగ విధానంలో అంతర్భాగమైంది.



రణధీర్ గుండు



యుద్ధాలు, అంతర్గత కలహాలు లేదా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, భారతీయులను సురక్షితంగా తరలించడంలో భారత్ అద్భుతమైన చాకచక్యాన్ని ప్రదర్శిస్తోంది. గడిచిన 11 ఏళ్లలో సుమారు 12 భారీ తరలింపు కార్యకలాపాలను ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసింది. కేవలం అత్యవసర సమయాల్లోనే కాకుండా, సాధారణ పరిస్థితుల్లో కూడా ప్రవాసుల కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. విదేశాల్లో చిక్కుకున్న కార్మికులకు, న్యాయపరమైన చిక్కుల్లో ఉన్నవారికి, అత్యవసర వైద్య సహాయం అవసరమైన వారికి ఇండియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫండ్ ఆపద్బాంధవిలా పనిచేస్తోంది. ప్రవాస భారతీయులు తమ సమస్యలను ఆన్‌లైన్ ద్వారా నేరుగా విదేశాంగ శాఖ దృష్టికి తీసుకెళ్లేలా మదద్ పోర్టల్ వ్యవస్థను రూపొందించారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ప్రవాసీ భారతీయ దివస్ సదస్సు ద్వారా ప్రవాసులను దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తూ, వారి సేవలను గుర్తిస్తోంది. 2025లో ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరిగిన 18వ సదస్సు దీనికి నిదర్శనం. ప్రవాస భారతీయులు మన దేశానికి బ్రాండ్ అంబాసిడర్లు అని ప్రధాని మోదీ తరచూ చెబుతుంటారు. మాటల్లోనే కాకుండా, చేతల్లో కూడా వారి భద్రతకు పెద్దపీట వేయడం వల్ల నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయుల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. దేశ సరిహద్దులు దాటినా, తమ వెనుక ఒక శక్తివంతమైన దేశం ఉందనే భరోసా వారిలో ఉంది. ఈ 'సిటిజన్ ఫస్ట్' విదేశాంగ విధానం భారతదేశ అంతర్జాతీయ ప్రతిష్టను మరింత పెంచుతోంది.

## భారత చేపట్టిన కీలక తరలింపులు:

- ఆపరేషన్ గంగ (2022): ఉక్రెయిన్-రష్యా యుద్ధ సమయంలో సుమారు 20,000 మంది భారతీయ విద్యార్థులను ప్రాణాలకు తెగించి స్వదేశానికి చేర్చడం ఒక చారిత్రాత్మక ఘట్టం.
- ఆపరేషన్ కావేరి (2023): సుడాన్‌లో అంతర్యుద్ధం చెలరేగినప్పుడు 3,800 మందికి పైగా భారతీయులను క్షేమంగా రక్షించారు.
- ఆపరేషన్ అజయ్ (2023): ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న భారతీయుల కోసం ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేశారు.
- ఆపరేషన్ సింధు (2025): ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య ఇరాన్ నుంచి భారతీయులను అర్మేనియా మీదుగా సురక్షితంగా తరలించేందుకు ఈ ఆపరేషన్ చేపట్టారు.
- వందే భారత్ మిషన్: కరోనా సంక్షోభ సమయంలో ప్రపంచవ్యాప్తంగా లక్షల మంది భారతీయులను విమానాలు, నౌకల ద్వారా స్వదేశానికి చేర్చారు.

## రావమ్మా ఉగాది లక్ష్మీ రా... నవ వసంతాల సాక్షిగా...!

షడ్రుచుల సారం...
జీవితపు వికారం
విరిచేటి అమృతంలా...
కమ్మని వేపపూవు
చేదులో దాగిన తియ్యని
ఆశల ఊటలా...
రావమ్మా ఉగాది లక్ష్మి రా..!
వేగమే రావమ్మా
వెలుగులు నింపగా...
వసంత కోకిల సుస్వరంలో
సుమధుర గీతంలా...!

మా కలల పసిడి
పంటలు పచ్చగా పండగా...
కనక దుర్గవై కష్టాల
చీకట్లను కాల్చివేయగా
రావమ్మా ఉగాదిలక్ష్మి కదలిరా..!
పరుగున రావమ్మా
పరిమళాలు పంచగా...
నవ్వుల పువ్వుల
నవవసంతాల సాక్షిగా..!

చీకటి ముసిరిన బడుగుల
గుడిసెల్లో వెలుగు దీపంలా...
కన్నీటి సుడుల్లో చిక్కుకున్న
పేదవాడికి ఓదార్పు హస్తంలా...
మోడువారిన బతుకు
కొమ్మలపై చిగురించే పచ్చని ఆశలా...
రావమ్మా ఉగాది లక్ష్మి రా..!
కదలి రావమ్మా
మా కలలు పండగా...
కరువు నేలపై కురిసే
తొలకరి చినుకులా..!

అక్షర సేద్యం చేసే
కవుల సమ్మేళన కిరీటంలా...
పదాల పల్లకీలో ఊరేగే
భావాల పట్టు వస్త్రంలా...
పంచాంగ శ్రవణాన వినిపించే
కాలచక్ర గమనంలా...
రావమ్మా ఉగాది లక్ష్మి రా..!
చిరునవ్వుతో
రావమ్మా సిరులు పంచగా...
సకల శుభాల
మురిపాల ముత్యాల మూటలా..!

చుట్టూ కష్టాల కడలి
ఉప్పెనలా ముంచెత్తినా...
సమస్యల సర్పాలు
విషపు కోరలతో కాటేసినా...
పిడుగుల వానలోనూ
చెదరని కొండంత అండగ..!
రావమ్మా ఉగాది లక్ష్మి రా..!
మా ఇంటికి అతిథిగా...
కల్పవల్లిలా
కోరికలు తీర్చే కామధేనువులా..!
రావమ్మా ఉగాది లక్ష్మి రా..!



**పోలయ్య**
కూకట్లపల్లి,
హైదరాబాద్

**రచయితలకు ఆహ్వానం!**

సమాజాన్ని మేల్కొల్పుదామా..
యువతకు మార్గం చూపుదామా..
విద్యార్థులకు మార్గదర్శనం చేద్దామా..
న్యాయ, వైద్య సలహాలు చెబుదామా..
వ్యాపార మెలకువలు నేర్పుదామా..
మీ జ్ఞానాన్ని పంచే ఆలోచనతో ఉన్నారా..

అయితే, మీ రచనలకు పదును పెట్టండి..
మీ అభిప్రాయాలను రాతగా మార్చండి..
'ప్రజావాణి' వేదికగా ప్రజలకు దగ్గరవ్వండి..
నేటి 'ఈవార్తలు' పత్రికతో మమేకమవ్వండి..
కథలు, కవితలు, వ్యాసాలు ఏవైనా..
మీ సొంత సమాచారం.. మీ బైలైన్‌తో..!



పంపాల్సిన చిరునామా:
మెయిల్: contact@evarthalu.com
వాట్సాప్ నంబర్: 9440455811

This newspaper is Owned and Published by **BOMMAKANTI SHRAVAN KUMAR** from H.No.4-36, Balwanthapoor, Mallial, Jagitial District, Telangana, 505452, Phone Number: 9440455811. Edited by **BOMMAKANTI SHRAVAN KUMAR** and Printed by M/s Kakatiya Printers at #2-24-96/9, Near Sri Krishna Pharma, Laxminarayana Nagar, Ida Uppal, Medchal Malkajgiri District, Telangana, 500039. Corporate Office: #1-5-431/20/4, GS Pride, Plot No.4, Jonnabanda, Old Alwal, Medchal Malkajgiri District, Telangana, 500010. Landline: 040-35673004.